ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—7212
Office: Three Lines—7128
Regd. No. H/SD-6
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-40	6-00	6-80
మూడు నెలలకు	16-20	18-00	19-80
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-3 (ఆం.ప్ర)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ.	రు 4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.30
కంపెనీ డైరెక్టర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాబినెట్		22.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలకు		27.50

(సరకార్డు 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సంపుటి : 14 సంచిక 302 • సికిందరాబాద్ 8—8—1974 గురువారం • 4 పేజీలు : 18 పైసలు

కేంద్రవిశ్వవిద్యాలయబిల్లుకు లోక్‌సభ ఆమోదం

మాలిక్, స్వరణ్‌సింగ్ చర్చలు ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 7 (కాయిటర్)

ఉభయదేశాలకూ అసక్తికర విషయాలతోసహా పలుఅంశాలపై విదేశాంగమంత్రి స్వరణ్‌సింగ్ నేడు ఇక్కడ ఇండోనేషియా విదేశాంగమంత్రి మాలిక్‌తో చర్చలు జరిపారు.

భారత, ఇండోనేషియాలమధ్య పేచీలు ఏమీలేవని, చర్చలు సాఫీగా సాగిపోగలవనీ ఇండోనేషియా విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

నేడు ప్రారంభమైన ఈచర్చలలో వైనా విషయంకూడా ప్రస్తావనకు రావచ్చని భావిస్తున్నారు.

నగరంలో కత్తీనూనె స్వాధీనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 7

కత్తీనిపారణకై వైద్యశాఖలో అంతర్భాగంగా కొత్తగా నెలకొల్పిన నిమా విభాగం సిద్ధంఐంది నేడు సికిందరాబాద్ మోండా మార్కెట్‌లో నూనె దుకాణాలపై దాడిజేసి పెద్దసంఖ్యలో నూనె డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు

ఈ విభాగం అధిపతిగా ఉన్న వైద్యశాఖ అదనపు డైరెక్టర్ పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ రామన్ నాయకత్వాన ఈ దాడులు జరిగాయి

దుకాణాలలో ఉన్న నూనె మచ్చును రసాయనిక పద్ధతిలో పరీక్షించగా రెండు దుకాణాలకు సంబంధించిన నూనెలో కత్తి కనిపించింది ఈ రెండు దుకాణాలలోని నూనెను నిమా విభాగం వారు స్వాధీనం చేసుకున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పి టి ఐ)

హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం స్థాపనకు ఉద్దేశించిన బిల్లును సవరణలను త్రోసివేసి లోక్‌సభ నేడు ఆమోదించింది

బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ, దేశాలలో విద్యాబోధనలో పరీక్షల పద్ధతి వాస్తవానికి నిష్ఫలమై పోయినదనీ, మన దేశంలోనుకొన్న దానిని పునరుద్ధరించడానికై యత్నించినందువల్ల ప్రయోజనం లేదనీ విద్యాశాఖమంత్రి శ్రీనూరుల్ హసన్ అన్నారు

"విద్యార్థులకు మానసికంగా బలిగించే ఉద్దేశిత దృష్ట్యా పరీక్షపద్ధతిలో మార్పులు సమంజసమే కాగలవని అయన అన్నారు

ఈ నూతన విశ్వవిద్యాలయం చాలా వరకు అధ్యాపకుల అధిపత్యంలో ఉండగలదనీ, విద్యా విషయక మండలి పదవీరహిత సంస్థగా ఉండగలదనీ, ఆ మండలి విద్యావిషయాలపై తీసే నిర్ణయాలను మార్చడానికి విద్యాశాఖాధికారి మండలికి అధికారం ఉండబోదనీ మంత్రి వివరించారు.

ఈ యూనివర్సిటీలో అత్యవసర విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనలను నిరాకరిస్తూ సర్వసాధారణంగా, కేంద్ర విశ్వవిద్యాలయాలలోని విద్యార్థులలో అధిక సంఖ్యాకులు స్థానికులుగానే ఉంటున్నారనేది అనుభవంలో తేలినదని అయన అన్నారు.

ఈ యూనివర్సిటీలో పలు కోర్సులలో ప్రవేశానికి అఖిల భారత ప్రాతిపదికపై ఎంట్రెన్స్ పరీక్షలను నిర్వహించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విధించిన నిబంధన సిఫార్సు చేసింది

ఈ నూతన విశ్వవిద్యాలయం దేశంలో ఆదర్శ ప్రాయమైన సంస్థగానే కాక అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా రూపొందగలదని సభ్యులు అభిప్రాయపడ్డారు

తెలంగాణా విద్యార్థులకు 40 శాతం సీట్ల రిజర్వేషన్‌కై సూచన

బిల్లుపై చర్చలో పాల్గొంటూ హైదరాబాద్‌లో నెలకొల్పే విశ్వవిద్యాలయంలో 40 శాతం సీట్లు తెలంగాణా విద్యార్థులకు రిజర్వు చేయాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ మల్లికార్జున్ సూచించారు

రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడానికై పటిష్టత పథకం కింద విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడానికి బిల్లు కల్పించి బిల్లును తాను హర్షిస్తున్నానని, అయితే రాష్ట్రంలో ఉత్తమ స్థానాలను వెంటనే విద్యార్థుల మధ్య అడ్మిషన విషయంలో సరియైన దామాషా నెలకొల్పుతూ కమబద్ధం చేయకపోతే అసలు అయూనివర్సిటీ

మిగతా 2వ పేజీలో

అధ్యాపకుల వేతనాల స్కేళ్ళ అమలుపై కేంద్ర ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ ఆగస్టు 7 (పి టి ఐ)

విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపకుల సవరించిన వేతనాల స్కేళ్ళ అమలుకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు రాజ్యసభలో చెప్పారు

పరిశీలన పూర్తి అయిన వెంటనే రాష్ట్రాలకు తెలియజేస్తూ ఈ విషయంపై ఒక నిర్ణయం గైకొనవలసిందిగా కోరతామని ఆయన అన్నారు.

భారత-బర్మా సరిహద్దులో 80 శాతంమేర గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 7, పి టి ఐ.

భారత బర్మాల మధ్య 1800 కిలోమీటర్ల పొడవునల్ల సరిహద్దులో దాదాపు 80 శాతం భాగంలో సరిహద్దుల గుర్తింపు పూర్తి అయింది మిగతా భాగంలో మరో సంవత్సరం, లేక రెండు సంవత్సరాలలో సరిహద్దుల గుర్తింపు జరగగలదని భావిస్తున్నారు

వ్యవసాయేతర భూములపై పన్ను హెచ్చింపు

విధానసభలో బిల్లు ఆమోదం: కోటిరూపాయల రాబడి ఉండగలదని అంచనా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 7

దరదరపు గజానికి ఏడాదికి అరపైసలు నుండి పాతిక పైసల వరకు గల వ్యవసాయేతర భూములపన్నును మూడుపైసల నుండి ఐదు పైసల వరకు పెంచే సవరణ బిల్లును నేడు విధానసభ ఆమోదించింది.

పాడుపడి పంటకైకవనరులను సృష్టించడానికి ఉద్దేశించిన ఈ బిల్లు 'పారిశ్రామిక అవసరాల' 'యూనిట్' అనే పదముల పరిధిని పెంచుతున్నది పారిశ్రామిక అవసరాల కిందికి గనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల నుండి బాటిళ్ళు పారిశ్రామికి లేక వ్యవసాయేతర పనులకై భూములను కొనుక్కు తీసుకున్నవారు లేక స్థానిక అధికారి సంస్థలు ఈ పదముల పరిధిలోనికి వస్తాయి

ఈ సవరణ ప్రతిపాదనతో ఈ పన్నువల్ల వచ్చే రాబడి 30 శాతం నుండి కోటి రూపాయలకు పెరుగుతుందని ప్రభుత్వ అంచనా నూరు దరదరపు మీటరుకు మించని కేవలం నివాసావసరాలకు వినియోగించే భూములకు ఈ పన్ను నుండి మినహాయింపు ఇచ్చారు. ఈ సంవత్సరం జూలై మొదటి తేదీ నుండి వర్తించిన ఈ పన్ను అనుభవంలోకి వస్తుంది ముఖ్యమంత్రి పదవిని ఈ బిల్లును విద్యామంత్రి ఎం. వి కృష్ణారావు ప్రతిపాదించారు

ఈ పన్నును వసూలుచేసే పనిని మునిసిపాలిటీలకు అప్పగించాలనే సూచనను మంత్రి విరాకరించారు. రెవిన్యూ శాఖవారే ఈ పన్నును వసూలు చేస్తారని మంత్రి అన్నారు

సలాబుదీన్ ఒవైసీ మజ్లిస్ నగరంలోని వ్యవసాయేతర భూములపై మూడు రకాల పన్నులు అనగా మునిసిపల్ పన్ను, భూమిశిస్తు వ్యవసాయేతర పన్ను పడుతున్నదని అనగా ముఖ్యమంత్రి ఈ పథకం ప్రకారం భూమిపై భూమిశిస్తును వసూలు చేయాలని అభిప్రాయ

తొలత ఈబిల్లుపై జరిగిన చర్చలో ఎం నాగిరెడ్డి (కమ్యూ) పాల్గొంటూ ఈ పన్నుద్వారా వసూలయ్యే డబ్బులో కొంత భాగాన్ని సాంఘిక సంస్థలకు ఇవ్వాలని సూచించారు ఎస్ శ్రీనివాసులురెడ్డి (ఎస్ డి ఎఫ్) నివాస భవనాలను ఈ పథకం నుండి మినహాయించాలని కోరారు

సి వి కె రావు (కాం) ఈబిల్లువ్యతిరేకించారు, అదనపు పన్నులద్వారా ప్రభుత్వం 20 కోట్ల రూపాయలను సేకరించదలుచుకుంటే ఏమీ, పన్నులద్వారా ఎంత సేకరించదలచినదీ వివరాలతో సభ ముందుకు రావాలని కోరారు

కె. రంగదాస్ (సి ఎఫ్) పేద ప్రజలపై పన్నులభారాన్ని పెంచుతున్నారనిఅన్నారు

పి. కేవన్‌రావు (కాం) అదనపు పన్నుయాన్ని సమాజ పథకానికై ముట్టే పాత్ర దేలద్వారా ఈపన్నును వసూలు చేయాలని సూచించారు.

వైద్యశాఖ డైరెక్టర్ నియామకంపై అసెంబ్లీలో విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 7

ఆరోగ్య వైద్యశాఖల మాజీ డైరెక్టర్ డాక్టర్ డి రామవేందరావుపై శాఖాపరంగా జరిగిన దర్యాప్తులో నిర్దోషి అని రుజువైన తరువాతకూడా అయనను తిరిగి పాతపదవిలో నియమించకపోవడంపై పలువురు సభ్యులు నేడు ప్రభుత్వాన్ని నిలదీశారు

వైద్యశాఖలోనే సమీక్షా ఉపసంఘం విషయంలో జరిగిన అవకతవకల విషయంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని పలువురు సభ్యులు ఆరోపించారు. శాఖాపరంగా జరిగిన దర్యాప్తులో మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎంపీ సాయిపై వచ్చిన ఒక ఆరోపణ సాక్షింగా రుజువైనదని ఆరోగ్యమంత్రి శ్రీ రాజమల్లు శ్రీ వెంకటరత్నం ప్రశ్నకు సమాధానంగా చెప్పారు పోలీసు దర్యాప్తు పూర్తయిన తరువాత గైకొనే నిర్ణయానికి లోబడి అయన పదవీ విరమణ చేయడానికి అనుమతించామని మంత్రి చెప్పారు.

డాక్టర్ రామవేందరావుతోసహా కొందరు అధికారులపై పోలీసుదర్యాప్తు జరుగుతున్నదనీ, పోలీసులనివేదిక అందిన తరువాత అయనకు తిరిగి వైద్యశాఖ అప్పగించే విషయం పరిశీలించగలమని మంత్రి తెలిపారు అయన హోదా తగ్గించలేదు. అయన ఇప్పుడు ఆరోగ్యశాఖ డైరెక్టర్‌గా ఉన్నారు అనికూడా శ్రీ రాజమల్లు చెప్పారు.

వైద్యశాఖ అధికారిగా నియమించడంలో ప్రభుత్వం అశ్రీతపక్షపాతం చూపిస్తున్నదని పలువురు సభ్యులు ఆరోపించారు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తోడ్పాటు చేసుకుంటూ ఏ అధికారి విషయంలోను పక్షపాతం చూపే ప్రసక్తేలేదని, తప్పు చేసిన అధికారులను పట్టుకొని శిక్షించేందుకై ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పారు. డాక్టర్ రామవేందరావు పేదలు కర్మిస్తున్నారనీ అయన సిబ్బందికి భంగం

(మిగతా 2వ పేజీలో)

పట్టణాల్లో ఖాళీస్థలాల అన్యాక్రాంత నిషేధ చట్టం సవరణ

మినహాయింపు పరిమితిని 5 వేల కిలోమీటర్లకు హెచ్చిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 7

పట్టణ ప్రాంత ఖాళీభూములు అన్యాక్రాంతం నిషేధ చట్టాన్ని ఏకగ్రీవంగా సవరించి చదరపుమీటర్ల భూములకు బదులు వేల చదరపుమీటరు లేక అంతకు మించిన వైశాల్యంగల భూములకు వర్తింపచేసే సవరణబిల్లును నేడు విధానసభ ఆమోదించింది.

ముఖ్యమంత్రి సమాధాన ఈబిల్లును ప్రతిపాదించిన విద్యామంత్రి ఎం వి కృష్ణారావు ఈచట్టం అమలువల్ల ఇబ్బందులు పెరుగుతున్నందున అర్థమైన కేసులలో ఉగుమినహాయింపులు ఇవ్వడానికి ప్రభుత్వం ఈసవరణలను ప్రతిపాదించినదని తెలిపారు

ఐ హీన వర్గాలకు గృహవసతి కల్పించే నిమిత్తం అన్ని సహకార సంఘాలు భూములను కొనుగోలు చేసుకొనడానికిపిలుగా ఈ చట్టంలో మినహాయింపులు ఇచ్చారు కుటుంబ కర్మసంబంధాలకు తోబుట్టువులకు బదిలీ చేయడానికి ఈ బిలు మినహాయింపు ఇస్తున్నది

ప్రభుత్వం నిరాకరించిన భూములను కొని నిబంధనలకు తోబుట్టువులకు చదరపు మీటర్ల వైశాల్యానికి నిబంధనలానికి మినహాయింపులు ఇచ్చే అధికారాన్ని కలెక్టర్లకు ప్రభుత్వం ఈబిల్లుద్వారా అప్పగిస్తుంది

కొలుకుల శ్రీకృష్ణ (కమ్యూ) మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలోని ఖాళీభూముల అన్యాక్రాంతం చేయడంలోని అవకతవకలను సరిదిద్దడానికి ప్రత్యేక అధికారితో లేక అధికారుల బృందాన్నో నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు దేవాలయభూములకు అన్యాక్రాంత నిషేధం నుండి మినహాయింపు ఇవ్వరాదని అయన కోరారు.

కె నారాయణ (కాం) నిషిద్ధ ప్రాంతాలలోని వ్యవసాయ భూములకు మినహాయింపు ఇవ్వాలని సూచించారు.

ఎన్ శ్రీనివాసులు రెడ్డి (ఎస్ డి ఎఫ్) ఈ చట్టం అమలువల్ల కార్యకలాపాలకు అవరోధం కలిగి, చివరిగా ఇన్నదని దీనిని రద్దు చేయాలని కోరారు. కె. రంగదాస్ పి (ఎఫ్) బీదవారికి తోడ్పడే విధంగా ఈచట్టం నిర్వచనాలను సడలించాలని కోరారు. ఎస్. జైపాల్ రెడ్డి (కాం) ఈ చట్టం ఆవిర్భావన నిర్మాణ కార్యకలాపాలకు సంబంధం చేసినదని పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని విధించి కాసులాన్ని తేయాలని కోరారు.

ఎస్. వెంకటేశం (పి. డి) ఈ చట్టం అమలువల్ల భూముల అక్రమ రాబడేలీం పెరిగాయని అన్నారు.

ఎదురుసభ తొలత తిరిగిభూములపై అదనపుపన్నును విధించే బిలును సెలెక్టు కమిటీకి నివేదించింది. ముఖ్యమంత్రి పదవికి విద్యామంత్రి మంగళి వెంకట కృష్ణారావు ఈబిలును ప్రతిపాదించారు.

మున్సిఎల్.డి.సి.లకు యు.డి.సి.లుగా ప్రమోషన్లు

విధాన సభలో మంత్రి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 7

తెలంగాణ మున్సిపాలిటీ ఎల్.డి.సి.లుగా విద్యాశాఖలో పనిచేస్తున్నవారిని యు.డి.సి.లుగా ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని నేడు విధానసభలో విద్యాశాఖ మంత్రి ఎం.వి కృష్ణారావు తెలిపారు

ఒక పొదుపు తీర్మానంపై జరిగిన చర్చకుమంత్రి సమాధానమిస్తూ మున్సిపాలిటీ ఎల్.డి.సి.లుగా ఉద్యోగాలు చేస్తున్నవారిని యు.డి.సి.లుగా ప్రమోట్ చేయవలసిన ఇన్చార్జి అధికారి కమిటి సిఫారసు చేసినదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చినదనీ ప్రభుత్వం తాలూకాలను అనుసరిస్తున్నదనీ మంత్రి తెలిపారు

సులాన్ సలాహుద్దీన్ ఒవైసీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

మహారాష్ట్ర అసెంబ్లీనుండి ఐదుగురు సభ్యులను బహిష్కరణ

(బొంబాయి, ఆగస్టు 7 పి టి ఐ)

స్పీకర్ ఆదేశాలను ధిక్కరించి అయన సభా కార్యక్రమాన్ని నిర్వర్తించకుండా పదే పదే అంతరాయం కల్గించినందున ఆగస్టు 12 వరకు సస్పెండ్ చేయబడిన ఐదుగురు ప్రతిపక్ష సభ్యులను నేడు మహారాష్ట్ర విధాన సభ నుండి మార్షల్ బలవంతంగా ఎత్తుకొని వెళ్ళి బయటకు తీశారు స్పీకర్ ఎస్ డి పాటిల్ సస్పెండ్ చేయబడిన సభ్యులు సభను వీడి వెళ్ళకపోవడంతో వీరిని సభను బయటకు నెట్టివేయడానికి ఆదేశాలు జారీ చేశారు

సి పి ఐ రావు (కాం) ఈబిలువ్యతిరేకించారు, అదనపు పన్నులద్వారా ప్రభుత్వం 20 కోట్ల రూపాయలను సేకరించదలుచుకుంటే ఏమీ, పన్నులద్వారా ఎంత సేకరించదలచినదీ వివరాలతో సభ ముందుకు రావాలని కోరారు

కె. రంగదాస్ (సి ఎఫ్) పేద ప్రజలపై పన్నులభారాన్ని పెంచుతున్నారనిఅన్నారు

పి. కేవన్‌రావు (కాం) అదనపు పన్నుయాన్ని సమాజ పథకానికై ముట్టే పాత్ర దేలద్వారా ఈపన్నును వసూలు చేయాలని సూచించారు.

నగరంలో ఆస్పత్రులకు కేంద్ర సహాయం లభించే అవకాశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 7

నగరంలోని వైద్యసంస్థల అభివృద్ధికి పరమాన అర్థిక సహాయం సంవత్సరంలో భారత ప్రభుత్వంనుండి కొంగ అర్థిక సహాయం లభించే అవకాశం కలదని ఆరోగ్యమంత్రి శ్రీ కోటారి రాజమల్లు నేడు విధాన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు

శ్రీ శ్రీనివాసులు (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్రంనుండి ఆశించిన సహాయం గనుక లభిస్తే ఉదుసిక పరిధిలో సామాన్య "సమాజపుణ విభాగాలు" ఉస్మానియా ఆస్పత్రి తిలకించి చర్యలు చేయవలసిందిగా మంత్రి సూచించారు

కోర్కెల సాధనకై ప్రభుత్వ కాలేజి టీచర్ల ఉద్యమం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 7

ఉద్యోగాలను నెలరోజులలోగా క్రమబద్ధం చేయకపోతే ప్రభుత్వ కళాశాలలకు పూనుకుంటామని తెలంగాణాలోని ప్రభుత్వ కాలేజీల అధ్యాపకులు ప్రభుత్వానికి హెచ్చరిక

తెలంగాణా ప్రభుత్వ కాలేజీల అధ్యాపకుల సంఘం రాష్ట్రప్రభుత్వం అమోదించిన తీర్మానంలో పేర్కొనబడిన కొన్ని అంశాలపై ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఆదివారం నాడు సమావేశమైన కళాశాల అధ్యాపకుల సంఘం ఈ విషయాలపై చర్చించి ఆందోళన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు

ఈ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రామవేందరావు ఈ విషయాలపై ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు

మలేరియా వ్యాప్తి పట్టి ప్రభుత్వ ఆందోళన

(హైదరాబాద్ ఆగస్టు 7 పి టి ఐ)

రాష్ట్రంలో మలేరియా వ్యాధి నివారణ కొరకు ఆరోగ్యశాఖ మంత్రి కాశీనాథ్ సింగ్ నేడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు

బీహార్ ఉద్యమంలో మొత్తం 40 మంది మృతి

(న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పి టి ఐ)

పట్నా సహా రాష్ట్రమంతటా బీహార్ ఉద్యమంలో ఇంతవరకూ 40 మంది మృతిచెందినట్లు హోమ్ మంత్రి ఉమాశంకర్ దీక్షిత్ నేడు లోక్ సభలో చెప్పారు.

అంతకుముందు లోక్‌సభలో సుమారు 17 మంది సభ్యులు ఈ విషయంపై ప్రసంగించారు. తెలంగాణా విద్యార్థులకు అన్యాయం జరుగకుండా ప్రభుత్వం చర్యలు గైకొనాలని అయన అన్నారు

సి పి ఐ నాయకుడు సి. రాజేశ్వరరావు మాట్లాడుతూ సాధారణ సభ్యత్వ నిర్వచనంపై ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు చాలా నష్టం జరుగుతుందనీ పండితరావు అభిప్రాయపడినట్లు తెలిపారు. తెలంగాణా విద్యార్థులకు అన్యాయం జరుగకుండా ప్రభుత్వం చర్యలు గైకొనాలని అయన అన్నారు

పండితరావు తీర్మానం నగరంలోని ఆంధ్ర

(మిగతా 2వ పేజీలో)

చక్కెరమిల్లుల జాతీయకరణపై ప్రభుత్వం సందిగ్ధ విధానం

రాజ్యసభ సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 7 పి టి ఐ

చక్కెర పరిశ్రమను జాతీయం కరణను గురించి "తప్పించుకొనే సమాధానాలు" ఇస్తున్నందుకు ప్రభుత్వాన్ని రాజ్యసభలో నేడు అధికారపక్ష సభ్యులు ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

ఈ విషయంపై ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం గైకొంటుందని శ్రీయుతులు ఎస్. ఆర్. కొరుగల్ పాండేయ, సరారీ అహ్మద్ అలీ, మూపేళ్ళ గుప్త ప్రభృతుల అడిగిన ప్రశ్నకు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బి పి మౌర్య సమాధానమిస్తూ "ప్రభుత్వం నిర్ణయం గైకొనడంలో ఎక్కువ అశ్రద్ధమేమీ జరుగదని" చెప్పారు

చక్కెర పరిశ్రమ జాతీయకరణ సమస్యపై జాతీయ కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ వారమో పదమో సమాధానాలలోనే ఈ నివేదికను సభకు సమర్పిస్తామని మౌర్య మంత్రి శ్రీ మౌర్య చెప్పారు

వాస్తవానికి కమిటీ సభ్యులకు ఈ సమస్యపై తేలాక పాయం కలిగిన మొదటి పదమూడు సభ్యులలో అయనా జాతీయం చేయాలని సిఫార్సు చేయగా మిగతా అయిదుగురు సభ్యులు జాతీయం కరణను వ్యతిరేకించారు. ఇప్పుడు ప్రభుత్వం తరఫున జరిగిన సమావేశాలలో అధికారపక్ష సభ్యులు ప్రభుత్వ కమిటీ సిఫార్సులను కూడా వ్యతిరేకిస్తున్నారని మంత్రి చెప్పారు

కూడా ఇవ్వడంలేదు. తీర్మానమే అమోదించిన విషయం ఏ బి సి సి. కూడా ఇవ్వలేదని అన్నారు

యు పి ప్రభుత్వం పన్నెండు పెర్సెంట్ చక్కెర రసిలువను జాతీయం చేయగా ఈ చర్యను హైకోర్టులో సవాలు చేసారనీ ఈ పనే ఇండియాలో ఎడు మిలుల విషయంలో హైకోర్టువారు స్టే ఉత్తర్వు జారీచేసారనీ ప్రభుత్వం జాతీయ కమిటీ సిఫార్సులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదనీ మంత్రి చెప్పారు

విద్యాసౌకర్యాలు పెంచడానికి వైస్‌ఛాన్సలర్ ప్రతిపాదనలు

సూత్రప్రాయంగా ప్రభుత్వం ఆమోదించినట్లు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 7

స్థానిక అభ్యర్థికి రాష్ట్రపతి ఉత్తర్వులో పొందుపరచిన అంశాల పరిశీలనకు ప్రయత్నం అమలులో ఉన్న నిబంధనలను సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ సిండికేట్ చేసిన తీర్మానాన్ని, దృష్టిలో ఉంచుకొని వైస్‌ఛాన్సలర్ విద్యాసౌకర్యాలు పెంచడానికొన్ని ప్రతిపాదనలు పేర్కొని రాష్ట్రప్రభుత్వం సూత్రప్రాయంగా ఈ ప్రతిపాదనలకు ఆమోదించినదని

విద్యామంత్రి శ్రీ ఎం వి కృష్ణారావు రాష్ట్ర విధానసభలో నేడిచ్చిన సమాధానంలో రాష్ట్రపతి ఉత్తర్వు అమలుపరచడానికి ఎవరికి అన్యాయం కలగకుండా చూడడానికి రాష్ట్ర ప్రభుత్వంతగిన చర్యలు గైకొనగలదని ముఖ్యమంత్రి తెలిపిన విషయాన్ని గుర్తుచేసారు

స్థానిక అభ్యర్థికి రాష్ట్రపతి ఉత్తర్వులో నిర్దేశించిన ఉస్మానియా యూనివర్సిటీ సిండికేట్ ఆమోదించిన తీర్మానాన్ని కూడా ఇవ్వడంలేదు. వరంగల్ పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రంలో తేర్పుకనే విద్యార్థుల సంఖ్య పెంచాలనీ, మరి కొన్ని కొత్త సబ్జెక్టులు పరిచయపెట్టాలనీ, హైదరాబాద్‌లోని యూనివర్సిటీ సెన్సు తాలేకలో సభ్యులు, లోతైన శాస్త్రాలలో సీట్లు పెంచాలనీ ప్రతిపాదిస్తున్నారు. చోహాదంలేసే కోర్సులు ప్రారంభించాలని వైస్ ఛాన్సలర్ ప్రతిపాదించారు. ఇల్లందులో ప్రారంభించే పోస్టుగ్రాడ్యుయేట్ కళాశాలలను కేమెకా వరంగల్‌లో ప్రస్తుతమే కొత్త యూనివర్సిటీగా ఉస్మానియా యూనివర్సిటీ తీసుకోవాలనికూడా వైస్-ఛాన్సలర్ ప్రతిపాదించినట్లు విద్యామంత్రి చెప్పారు

శ్రీ పి. ఉపేంద్రసరెడ్డి మాట్లాడుతూ సాధారణ సభ్యత్వ నిర్వచనంవల్ల ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు చాలా నష్టం జరుగుతుందనీ పండితరావు అభిప్రాయపడినట్లు తెలిపారు. తెలంగాణా విద్యార్థులకు అన్యాయం జరుగకుండా ప్రభుత్వం చర్యలు గైకొనాలని అయన అన్నారు

పండితరావు తీర్మానం నగరంలోని ఆంధ్ర

(మిగతా 2వ పేజీలో)

పంచాంగం

గురువారం, ఆగస్టు 8

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనంద నామ సంవత్సర శ్రావణ కృష్ణ పంచమి సాయంత్రం గం. 7.15 నిముల వరకు తదుపరి షష్ఠి. ఉత్తరాభాద్ర ఉదయం గం. 8.40 నిముల వరకు. తర్వాత రేవతి. వర్జ్యం రా. తి గం 9.31 నిముల నుండి గం 11.14 నిముల వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము.

ఉదయము ఉద్యోగ ప్రయత్నములకు గృహావసతియందు మార్పులకు, ప్రయాణములకు శుభము.

మధ్యాహ్నం సాయం సమయములు క్రీడారంగసంబంధ విషయములకు బహిరంగ సభలకు శుభము

వ్యాపారరంగం:- నిండి బంగారములు సాతులు. షేరు ధర హెచ్చును మానెలు మానెగింజలు, పత్తి, జనవరి యదాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, ఆగస్టు 8

అంతులేని 'అభివృద్ధి'

మనదేశంలో ప్రతిపక్షపార్టీలు ఎన్నిఉన్నాయి? నికరమైన అంకె ఎన్నికల కమిషన్ వారొక్కరే చెప్పగలరేమో - దేశంలో ఎన్నిమతాలు, కులాలు తెగలు ఉన్నాయో అన్ని ప్రతిపక్ష పార్టీలున్నా ఆశ్చర్యం లేదు:- ఇంతకూ ఒక ప్రతిపక్షాన్ని ఒక ప్రతిపక్షంగా లెక్కించలేము:- అందులో రెండు మూడు విభాగాలు గర్భితమై ఉంటాయి:- అన్ని విభాగాల పార్టీ మళ్ళీ ఏదో సమయాన నిలువునా చీలిపోయి అనేక పార్టీలవుతుంది:- జాతీయ రాజకీయాలలో ఇదొక నిరవధికంగా నడుస్తున్న పరిణామం:- కొన్ని ప్రతిపక్షాల పెత్తందార్లకు ఇటీవల హఠాత్తుగా ఓ ఆలోచన పొరిసింది:- సంఖ్యాబాహుళ్యం మరీ ఎక్కువైపోయిందనీ దాన్ని తగ్గించాలనీ భావించారు:- అంతే పెద్దలందరూ ధర్మాసనాలమీద కూర్చొని మీమాంస చేసి ఒక నిర్ణయానికివచ్చారు:- ఏకచ్ఛత్రంగా రాజ్యమేలుతున్న కాంగ్రెస్‌పార్టీకి దీటురాగల ఒక ప్రత్యామ్నాయపార్టీని నిర్మించడానికి తీర్మానించారు:- సమాలోచనల ఫలితంగా పదకొండు పార్టీల వారందరూ కలిసి తమ బలాలను కలబోసుకొని "భారతీయ లోక్ దళ్" అనే భారీ పార్టీని రూపొందించడానికి ఏర్పాటుచేశారు:- సముచితమైన రాంచనాలతో అది ఆగస్టు 29వ తేదీన ఆవిర్భవిస్తుందట:- ఆశుభ సమయం ఇంకెంతో దూరం లేదు:- చిన్న వివరణ : జన సంఘం, ద్రవిడమునేట్రకజగం, అకాలీదళ్, సంస్థా కాంగ్రెస్ ఇవన్నీ పై నిర్ణయానికి వ్యతిరేకం:- తమ పార్టీల ప్రత్యేక వ్యక్తిత్వాల్ని పోగొట్టుకొనడానికి అవి అంగీకరించలేదు:- ఎవరి పొట్టిపారిదేనని స్పష్టంగా ప్రకటించాయి.

ఈలోగా విలీనీకరణకు అంగీకరించిన ఇంచుమించు ప్రతి పార్టీలోనూ ముసలం పుట్టింది:- అసలు ఈ పార్టీలన్నిటినీ కలిపి ఒకే ముద్దగా చెయ్యాలన్న ఆలోచన మొదట చౌదరీ చరణ్ సింగ్‌గారికి వచ్చింది ఉత్తర ప్రదేశ్‌లోని రాజకీయసుబేదార్లలో ఆయన మొనగాడు:- భారతీయ క్రాంతిదళ్ అనేపార్టీకి అధినేత:- అందులో కొందరు పెత్తందార్లకు చరణ్‌సింగ్‌గారి వ్యూహం నచ్చలేదు:- భారతీయ క్రాంతిదళాన్ని ఇంకెందులోనో కలిపివెయ్యాలనే ఆలోచనను వాళ్లువ్యతిరేకించారు. తత్ఫలితంగా క్రాంతిదళం రెండుగా చీలిపోయింది:-చరణ్ సింగ్ అనుకూలవర్గం, ప్రతికూలవర్గం:- ఇక్కడికి ఎన్ని పార్టీలయాయో ప్రజలు లెక్కించాలి

క్రిందటి సోమవారం ఢిల్లీలో స్వతంత్రపార్టీ జాతీయ మండలి సమావేశమై అమాంతం పార్టీని రెండు ముక్కలుచేసింది:-సమావేశంలో యత్కించిత్ ముష్టి యుద్ధంకూడా జరిగిందట:- జబ్బలు చరచుకున్నారు:- చొక్కాలు చింపివేసుకున్నారు:- అందులో మెజారిటీవర్గం చరణ్ సింగ్ గారికి అనుకూలమట:- మైనారిటీవర్గం—వింతల్లో వింత—జయప్రకాశ్ నారాయణగారి ఉద్యమాన్ని సమర్థించి అతని ఆశయాలను అనుసరించడానికి నిశ్చయించిందట:- అంటే స్వతంత్రపార్టీలో జయప్రకాశ్ వర్గమూ చరణ్‌సింగ్ వరమూ ఉన్నాయిగాని స్వతంత్రపార్టీని సమర్థించేవర్గం లేదన్న మాట:- స్వతంత్రపార్టీ పస్తుతఅధ్యక్షుడు శ్రీ పీలూమోడీగారు:- పార్టీలో మెజారిటి బలం ఆయనదే - అంచేత స్వతంత్రపార్టీని రద్దుజేసుకొని ఏకంగా దాన్ని ఇక ముందు పుట్టబోయే "భారతీయ లోక్‌దళ్"లో చేర్చివేయాలని ఒకతీర్మానం ఆమోదింపజేశారు. పార్టీ మాజీఅధ్యక్షుడు శ్రీమినూ మసానీగారి ముఠా ఆ ప్రతిపాదనను వ్యతిరేకించింది:- సభ సాఫీగా నడవలేదని ఉత్తర ప్రదేశ్ ప్రతినిధివర్గంవాళ్ళు జబర్దస్తీ చేశారని మసానీగారు ఆరోపించారు:- పెట్టుబడిదారీ విధానాన్నీ స్వేచ్ఛావాణిజ్యాన్నీ సమర్థించే స్వతంత్రపార్టీ పెద్దలు అల్లరల్లరు దిగారంటే ఆశ్చర్యం గానేకలుగుతుంది:- సదస్సుకు వచ్చిన మహారాష్ట్రా, తమిళనాడు కేరళ, ఢిల్లీ, హర్యానా ప్రతినిధివర్గాలు మాత్రం తమ తమ రాష్ట్రాల్లో స్వతంత్రపార్టీ యూనిట్లు యథాప్రకారం పనిచేస్తాయని ప్రకటించారు:- ఇక్కడికెన్ని పార్టీలయాయి? జయప్రకాశ్ అనుకూలవర్గం, చరణ్‌సింగ్ అనుకూలవర్గం, ఎటూచెందనీ తటస్థవర్గం:- ఈ విధంగా స్వతంత్రపార్టీ మూడుగా చీలింది.

దేశంలో ప్రతిపక్షాల కుటుంబమనేది ఈ విధంగా రోజు రోజుకూ తామర తంపరగా పెరుగుతున్నది:- పదకొండు పార్టీలలో భాగాలుకలిసి ఏకఖండమై భారతీయ లోకదళంగా ఆవిర్భవించబోతున్నా ఆ పదకొండు పార్టీలూ మళ్ళీ యథాతథంగా ఉంటాయి.- అవన్నీ కలిసి పన్నెండోపార్టీని సృష్టిస్తున్నాయి:- ప్రతి పక్షాలు ఇలా నిరంతరం కలుస్తూ ఉంటాయి, విడుతూ ఉంటాయి కలిసివిడుతుంటాయి, విడిపోయికలుస్తూ ఉంటాయి:- ఈ ప్రహసనానికి అదీ అంతంలేదు:-భారతకమ్యూనిస్టుపార్టీ ఏక సమయంలో ప్రతిపక్షంగానూ కాంగ్రెస్‌లో ఒక భాగంగానూ పనిచేస్తున్నది:- అదిగాక మరో రెండు కమ్యూనిస్టు పార్టీలున్నాయి:- దేశంలో ఎన్ని సోషలిస్టుపార్టీలున్నాయో ఎవరూ లెక్కించలేరు:-చివరకు డి. ఎం కె లోంచి "అన్నా డి ఎం కె" ఉద్భవించింది:- ఉత్కళ కాంగ్రెసును సృష్టించిన బిజూ పట్నాయక్‌గారు తన పార్టీని భారతీయ లోకదళ్‌లో విలీనం చేస్తున్నారు:- అదే సమయంలో కాంగ్రెసుతో పొత్తు కలుపుతున్నారు:- ఆయన ఏ క్షణంలో ఏ పార్టీలోఉన్నారో ఎవరూ చెప్పలేరు:- ఆయన రాజకీయ ధ్యేయాలేమిటో ఎవరికీ తెలియదు:- ఆయన ఏకైనా ధ్యేయం స్వీయోన్నతి సర్వదా ఇలా గందరగోళంలో పడికొట్టుకొంటున్న మనప్రతిపక్ష పార్టీలకు ధ్యేయాలూఆదర్శాలూ ఉన్నాయనుకోవడం భ్రాంతి:- వాటిలో అవి నిరంతరం కలహిస్తూతాలక్షేపంచేస్తూఉంటాయి.

మన ప్రజాస్వామ్యంతీరు ఈ విధంగాఉంది:- ఇదే ప్రజాస్వామ్యమైతే భారతీయ ప్రజాస్వామ్యం విశృంఖల విహారం చేస్తున్నదని సంతోషించాలి:- ఇలా ఎక్కడికక్కడ చీలిపోయి అగమ్యంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షపార్టీలేకాంగ్రెసు అధికారానికి శ్రీరామ రక్ష:- స్వాతంత్ర్యం నాటినుండి కాంగ్రెస్‌పార్టీ అవిచ్ఛిన్నంగా రాజ్యమేలుతున్నదంటే ఆశ్చర్యమేముంది? కాంగ్రెస్‌పార్టీ దుష్పరిపాలనను ప్రజలు ఎంత ఏవగించుకొంటున్నా వాళ్లు నిస్సహాయులు:- కాంగ్రెస్ తప్ప గత్యంతరం లేనిస్థితిని ప్రతిపక్షాలే తెచ్చిపెట్టాయి:- అవన్నీ కలిసి తన రాజకీయ జీవనాన్ని చిందర వందర చేస్తున్నాయి:- రాజకీయాలకు ఒక గమ్యమూ ఒక ధ్యేయమూ ఒకే ఆదర్శమూ లేకుండా అన్ని విలువలనూ తుడిచిపెట్టేస్తున్నాయి:- అందువల్లనే దేశం అతి త్వరితంగా సంక్షోభంలోకి అయోమయంలోకి దిగజారుతున్నది.

కేంద్ర విశ్వవిద్యాలయం

(1 వ పేజీ తరువాయి)

నెలకొల్పడంలోని ప్రయోజనాలకు భంగం కలుగుతుందనీ ఆయన అన్నారు.

ఈ యూనివర్సిటి వైస్‌ఛాన్సలర్ 5 సంవత్సరాల పాటు మాత్రమే పదవిలో ఉంటారనీ, ఆపిమ్మట పదవిలో కొనసాగే పిలుపు లేదన్న నిబంధనపట్ల శ్రీ పి. మధుకర్ హర్షం ప్రకటిస్తూ మిగిలిన యూనివర్సిటీలలోకూడా ఈ నిబంధనను అమలు జరపాలని కోర్కె.

ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రసంగిస్తూ దక్షిణ రాష్ట్రాలలోని కేంద్రవిశ్వవిద్యాలయాలలో ఇదే మొదటిదనీ, ఇతర ప్రాంతాలలోని కేంద్ర విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఆటంకాలమైనాయనీ ఈకొత్త యూనివర్సిటి ద్వారానికి భిన్నంగా ఉండగలదని ఆశిస్తున్నానని అన్నారు.

మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నారాయణరావు ప్రసంగిస్తూ ముల్కీ నిబంధనలవల్ల హైదరాబాద్‌లోఇబ్బందులకు గురిఅవుతున్న ఆంధ్ర విద్యార్థులకు ఈవిశ్వవిద్యాలయంలో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కొందరు సభ్యులు కోరుతున్నట్టుగా ఈ యూనివర్సిటీ పేరు మార్చ రేయడాన్ని శ్రీ రామకృష్ణారెడ్డి వ్యతిరేకించారు.

ఈ యూనివర్సిటి త్వరలో ఏర్పాటు కావడం గురించి ఆంధ్ర ప్రజానీకంలో ఉత్సుకత ఉన్నదని శ్రీ నరసింహారెడ్డి అన్నారు

యూనివర్సిటి పాలక మండలుల అధికారాల గురించి సోషలిస్టు సభ్యుడు శ్రీ మధులిమాయే, మార్క్సిస్టు సభ్యుడు శ్రీ సోమనాథ్ చటర్జి తెలిపిన అభ్యంతరాలను గురించి సభ 45 నిముషాలసేపు చర్చించింది ఈ అభ్యంతరాలను డెప్యూటీ స్పీకర్ శ్రీ జి. జి. స్వేల్ తోసిపుచ్చారు

విద్యామంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి

విద్యార్థులకు భయాందోళనలు కలిగిస్తున్నదని శ్రీ ఎ. శ్రీ రాములు అన్నారు.

సిండికేట్ తీర్మానం చేయడం దురదృష్టకరమని శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి అన్నారు

అన్నివర్గాల ప్రయోజనాలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని శ్రీ సి వి. కె. రావు అన్నారు

ఇటువంటి ప్రభుత్వవిధానాలకు సంబంధించిన అంశంపై తీర్మానాలు చేయడానికి సిండికేట్‌కు అధికారంలేదని శ్రీ ఎన్ వెంకటేశం అభిప్రాయపడ్డారు.

తెలంగాణా విద్యార్థులకు యీ నాటికీ అన్యాయాలు జరుగుతున్నాయని శ్రీమతి ఈశ్వరీబాయి అన్నారు

కేంద్ర విశ్వవిద్యాలయంలో ప్రవేశాల విషయంలో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి చర్యలు గైకొనాలని శ్రీ రంగదాస్ ప్రభుత్వాన్ని కోరారు.

అక్రమంగా విద్యుచ్ఛక్తి వాడినందుకు 75 లక్షల మేర జుర్మానాలు

హైదరాబాద్ ఆగస్టు 7 (పి టి ఐ)

1973-74వ సంవత్సరంలో రాష్ట్రంలో అక్రమంగా విద్యుచ్ఛక్తి వాడకానికి 1248 కేసులను రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులోని నిఘా విభాగంవారు కనుగొన్నారు దీనికి బాధ్యులైన వారికి 75 లక్షల ఐదు వేల రూపాయల మేర జరిమానా కూడా విధించారు.

అక్రమంగా విద్యుచ్ఛక్తి వినియోగం జరగకుండా నివారించడానికి ప్రత్యేక సంస్థల దళాన్ని నియమించినట్లు విద్యుచ్ఛక్తిబోర్డు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్టణం, కడప వరంగల్‌లో ఈ దళాలు పని చేస్తున్నాయి

వనపర్తి సమితిలో పడవల పోటీలు

వనపర్తి, ఆగస్టు 7

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి తాలూకాలోని యాపర్ల గ్రామం వద్ద వనపర్తి సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్ జనార్దనరెడ్డి బి డి వో శ్రీ జి మల్లారెడ్డి పెద్దలు సమక్షంలో ఇటీవల కృష్ణానదిలో పడవల పోటీలు జరిగాయి

9 గ్రామాలకు చెందినవారు ఈ పోటీలలో పాల్గొన్నారు

పగడూర్ గ్రామానికిచెందిన తెలుగు పెద్ద కిష్టయ్య తెలుగు బాలయ్య తెలుగు సవరి ఈ పోటీలో ప్రథమ బహుమతిని లంగారు పతకాన్ని సాధించుకున్నారు

ఈ సందర్భంగా జరిగిన సభలో సమితి అధ్యక్షుడు శ్రీ జనార్దనరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలలోనూ సమితి స్థాయిలో యిటి పోటీలు నిరపడంవల్ల ప్రజలో ఉత్సాహం పెరుగుతుందనీ, ఇట్టి కార్యక్రమాలకు ప్రభుత్వంకూడా సహాయ పడుతుందనీ అన్నారు

బాలమురళి, అబ్బూరికి "కళాప్రపూర్ణ"

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం- ఆగస్టు 7

ఆంధ్రాయూనివర్సిటీలో ఇటీవల జరిగిన స్నాతకోత్సవంలో సంస్కృత పండితులు శ్రీ కె.వి.ఎన్. అప్పారావు, సంగీత కళాకారుడు శ్రీ మంగళం వరి బాలమురళీ కృష్ణ, కవులైన శ్రీయుతులు అబ్బూరి రామకృష్ణరావు, కొత్త సత్యనారాయణ చౌధరి, జ్ఞానానందకవులకు గౌరవడాక్టరేటు "కళాప్రపూర్ణ" పట్టంనిచ్చారు.

11న చిల్లర కల్లు వర్తకుల ఊరేగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 7

అంటనగరాలలోని కల్లు చిల్లరవర్తకులు ఈనెల 11వ తేదీ ఆదివారం మధ్యాహ్నం ఊరేగింపుగా ముఖ్యమంత్రి నివాసానికివెళ్లి ఆయనకు తమ సమస్యలను వివరిస్తూ మెమొరాండం సమర్పిస్తారు. ఊరేగింపు మధ్యాహ్నం 12 గంటలకు గాంధీభవన్ వద్ద నుండి బయల్దేరుతుంది సంఘం అధ్యక్షుడు శ్రీ పున్నయ్య గౌడ్ ఇతర నాయకులు ఈ ఊరేగింపునకు నాయకత్వం వహిస్తారు

వెంకటరావు స్మారక ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం

హైదరాబాద్ ఆగస్టు 7

వెంకటరావు స్మారక ఉన్నత పాఠశాలకు 1974-75 సంవత్సరానికి ఈ దిగువ విద్యార్థి సంఘం ఎన్నికయినది

పోషకులు కె రామవర్ధి హెడ్మాస్టర్ అధ్యక్షులు టి. రాజు, కార్యదర్శి ఎ జ్ఞానేశ్వర్ విద్యార్థినుల విభాగం కార్యదర్శి ఎం. వి వనజ సాంస్కృతిక కార్యదర్శి బి. అశోక్ సాహిత్య విభాగం కార్యదర్శి కె. రాజమోహన్,

దూర్వాసుల సీతారామమూర్తి మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, ఆగస్టు 7

విశాఖపట్టణం న్యాయవాదుల సంఘం సీనియర్ సభ్యుడు, ఎ.వి ఎన్. కళాశాల పాలకమండలి సభ్యుడు శ్రీ దూర్వాసుల సీతారామమూర్తి నేడిక్కడ మృతిచెందారు

శ్రీ కె. అప్పల నరసింహం అధ్యక్షతన స్థానిక న్యాయవాదుల సంఘం అత్యవసరంగా సమావేశమై శ్రీ మూర్తి మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ ఒక తీర్మానం ఆమోదించినది.

వార్తా పత్రికలకు తెల్లకాగితం వాడడంపై ఆంక్షలకు పరిశీలన

న్యూఢిల్లి, ఆగస్టు 7 పి టి ఐ

వార్తా పత్రికలకు తెల్ల కాగితం వాడడంపై ఏ విధంగా ఆంక్షలు విధించవచ్చనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కనీసం, అ వాడకాన్ని క్రమబద్ధం చేసే అవకాశాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కాగితం కొరత, ధరల పెరుగుదల, తత్ఫలితంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాల ఎక్సర్‌సైజ్ పుస్తకాలకొరత ఏర్పడడం పై సభ్యులు ప్రశ్న పెట్టిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో పై విధంగా చెప్పారు.

కాగితానికి నిజంగా కొరతలేదనీ, అక్రమ నిల్వలే ప్రస్తుతపరిస్థితికి కారణమనీ ఆ తీర్మానాన్ని ప్రతిపాదించిన ప్రతిపాదుడు మందా సభ్యులలో పలువురు చెప్పారు.

విద్యారంగానికి ప్రభుత్వానికిగానురండు లక్షల టన్నుల తెల్లకాగితం ఉత్పత్తి చేయవలసినదిగా కాగితపరిశ్రమను వారిని ప్రభుత్వం కోరనున్నట్టు ఆయన తెలిపారు

ఆ రెండులక్షలటన్నులకాగితంపై ప్రత్యేకియం తాంగాన్ని ఏర్పాటుచేయడానికి యత్నిస్తున్నట్టుకూడా ఆయన చెప్పారు

చిక్ బళ్ళాపూర్‌లో దుకాణాల లూటీ

పోలీస్ కాల్పులలో ఇద్దరి మరణం

బెంగళూరు, ఆగస్టు 7 (పి టి ఐ)

ఇక్కడికు 40 కిలోమీటర్ల దూరానకల చిక్ బళ్ళాపూర్ పట్టణంలో రెండు దుకాణాలను లూటీచేసిన జనసమూహంపై పోలీసులు నిన్న సాయంత్రం కాల్పులు జరిపగా ఇద్దరు మరణించారు

రాళ్ళు రువ్వుతున్న జనసమూహాన్ని చెదరగొట్టడానికి లాఠీలు, బాష్పవాయువు ప్రయోగించినా ప్రయోజనంలేకపోవడంతో పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చినట్టు చెప్పారు.

తలో కలపారనే అనుమానంపై ఒక పిండి మరలో రాగుల పిండిని ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేస్తుండగా, కొందరు వ్యక్తులు పరేశించి దాడిపడికి తలపడారు. ఆతకంతకూ పెరుగుతూ పోయిన జనసమూహం ఆ పక్కనే ఉన్న బట్టల దుకాణాన్ని కూడా లూటీ చేసారు.

నగరంలో విద్యార్థుల ఊరేగింపు

హైదరాబాద్ ఆగస్టు 7

విద్యార్థి పెడరేషన్ పిలుపుమేరకుకోర్కెల సాధనదినం సందర్భంగా నగరంలో నేడు వందమంది విద్యార్థులు సైకిళ్ల ఊరేగింపు జరిపారు

సెకండరీస్థాయివరకు ఉచితంగా విద్య గరపాలనీ, విద్యార్థులకు అవసరమైన సామగ్రిని ఉచితంగా సరఫరాచేయాలనీ మాతృభాషలోనే విద్యగరపాలనీ విద్యారులపై దౌర్జన్యం నిరోధించాలనీ న్యాయమైనహక్కులకొరకుపోరాడినీ ఉపాధికి హామీకల్పించాలనీ ఈ విద్యార్థులు నినాదాలు ఇచ్చారు.

శ్రీయుతులు టి. రామయ్య, ఎస్ బషీర్, డి టి. నరసింహారావు ఈ ఊరేగింపునకు నాయకత్వం వహించారు

పాఠ్య గ్రంథాలలోని తప్పుడు సమాచారం

న్యూఢిల్లి, ఆగస్టు 7 (పిటిఐ)

కాశ్మీర్ సోవియెట్ యూనియన్‌లో అంతర్భాగ. ఆకాశం నలుపువంటి పెక్కు తప్పుడు సమాచారం జాతీయం చేసిన పాఠ్య గ్రంథాలలో ఉన్నదని లోక్ నాథమిశ్రా స్వయం తెలిపారు.

రాజ్యసభలో పాఠ్య గ్రంథాల ధరలు పెరుగుతుండటంపై ఒక సావధాన తీర్మానం చర్చలో పాల్గొంటూ శ్రీ మిశ్రా మధ్యప్రదేశ్‌లోని ఒక పాఠ్య గ్రంథంలో కాశ్మీర్ సోవియెట్ అంతర్భాగమని ఒకి తమిళ పాఠ్య గ్రంథంలో ఆకాశం నలుపని ఉన్నదని తెలిపారు.

పారిశ్రామికాభివృద్ధి మంత్రి సి సుబ్రహ్మణ్యం పాఠ్య గ్రంథాల స్థాయి తగ్గిపోతున్నదని అంగీకరించారు పాఠ్యగ్రంథాల నిర్ణయంలో ఆత్రత పక్షపాతం అవినీతి లేదనీ ఆయన అన్నారు.

బస్సు కాలువలో పడగా ఒకరి మరణం

నిడుదవోలు, ఆగస్టు 7 (పి.టి.ఐ)

చీరాలనుండి విజయవాడ వెళ్తున్న ఆర్ టి.సి బస్సు అప్పికట్ల సమీపాన కాలువలో పడిపోయిన ప్రమాదంగా నేడు ఒకరు మరణించారు. నలభై మందికి పైగా గాయపడారు.

'విదేశీ సహకారంతో పనిలేదనడం తప్పు'

మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లి, ఆగస్టు 7 పి టి ఐ

భారతదేశానికి ఇక విదేశీ సహకారం అవసరంలేదని వెజ్జానికి పారిశ్రామిక పరిశోధనమండలికి చెందిన కమిటి ప్రకటించిన అభిప్రాయంతోమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం విభేదించారు

అభివృద్ధిచెందిన కొన్ని దేశాలతోసహా ఏదేశమూకూడా ఆ విధంగా ప్రకటించాలా దరిద్రం లోక్‌సభలో ఒక ప్రశ్నకుసమాధానమిస్తూ ఆయన చెప్పారు

మున్సిపాలిటీల బిల్లు ద్రవ్యబిల్లు కాదని రూలింగ్

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు ఆగస్టు 7

ద్రవ్యబిలును విధానసభ మొదట ఆమోదించకుండా విధాన పరిషత్తులో ప్రవేశపెట్టడం ఆమోదించడం జరుగుతుందనే అనుమానం అక్కరలేదని ఎవరికన్నా అనుమానం ఉంటే తప్పక పరిశీలించగలనని స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి నేడు ప్రతిపక్ష సభ్యుల పాయింట్ ఆఫ్ ఆర్డర్ ప్రశ్నపై చెప్పారు.

విధాన పరిషత్తు ముందుగాఆమోదించిన బిల్లు ద్రవ్య బిల్లే అయితే ఆ బిల్లు సంబంధంగా జరిగిన వ్యవహారమంతా రద్దు అవుతుందనీ మళ్ళీ కొత్త బిలును విధాన సభలో ప్రవేశపెట్టవలసి ఉంటుందనీ ఆయన అన్నారు.

ఉభయ సభలలో ఏదీ మరొకదానికంటే మిన్నగా భావించరాదని ఏ సభ అధికారాలు ఏమైనప్పటికీ రెండూ ఒకదాని కొకటి దోహదం చేకూర్చేవేనని స్పీకర్ అన్నారు

ఉభయ సభల మధ్య సంబంధాలు సామరస్య పూర్వకంగా ఉండాలని ఆయన అన్నారు

ఒక సవరణ బిల్లును ముందు విధాన పరిషత్తులో ఆమోదించి తర్వాత విధాన సభకు పంపితే దానిని విధానసభ మళ్ళీ సవరించే అవకాశం ఉందని ఆ తర్వాత మళ్ళీ ఆవిధంగా సవరించిన బిల్లును విధాన పరిషత్తుకు పంపవలసి ఉంటుందని ముందే గనుక బిల్లును విధాన సభలోనే ఆమోదిస్తే ఈ పరిస్థితి ఏర్పడదని చెబుతూ ఎస్ డి ఎఫ్ సభ్యుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి గత జూలై 30న పాయింట్ ఆఫ్ ఆర్డర్ ప్రశ్న లేవదీశారు.

శ్రీ సి వి కె. రావు ఇంకా ఇతర సభ్యులు కూడా మెదక్, కరీంనగర్, తిరుపతి మునిసిపాలిటీల కార్యకలాపాల చెల్లుబాటు చేయడానికి ఉద్దేశించిన 1974 సంవత్సరపు మునిసిపాలిటీల చట్టం సవరణ బిలు ద్రవ్య బిలేనని వాదించారు

ముందు విధానపరిషత్తులో ఆమోదించిన హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టం సవరణ బిల్లు జూలై 31న విధాన సభలో చర్చకు వచ్చినప్పుడు అది ద్రవ్య బిలు అని శ్రీ సి. వి. కె. రావు అనగా కాదని స్పీకర్ అన్నారు

అడ్వొకేట్ జనరల్ అభిప్రాయంకూడా తీసుకున్న మీదట అది ద్రవ్య బిల్లు కాదని కౌన్సిల్‌లో దానిని ప్రవేశపెట్టడం కమబద్ధమేనని స్పీకర్ చెప్పారు.

పట్టణ ప్రాంతాల భూమి స్థలాల అన్యాక్రాంతాల నిషేధ చట్టం సవరణ బిల్లు విషయంలో కూడా శ్రీ సి. వి. కె రావు అభ్యంతరం చెప్పగా అది కూడా ద్రవ్య బిల్లు కాదని చర్చ జరుగవచ్చునని స్పీకర్ అన్నారు

ఉభయ సభల మధ్య ఉండవలసిన సామరస్య సంబంధాల గురించి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ 1958లో రాజ్యసభలో చేసిన ప్రకటనను ఆయన ఈసందర్భంగా ఉదహరించారు.

అక్రమ రవాణాదార్లు ఆదిలాబాద్‌లో అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 7

సరిహద్దు దాటించి మహారాష్ట్ర ప్రాంతానికి అక్రమంగా ధాన్యంరవాణాచేస్తున్నారన్న ఆరోపణపై ఆదిలాబాద్‌కు చెందిన రాను పసాద్‌రాందాను అమృతలాల్‌ను అంతరంగిక భద్రతాచట్టంక్రింద అరెస్టుచేసి ఇక్కడ సెంట్రల్ జైలుకు తీసుకొని వచ్చారు

కృష్ణాజిల్లా కైకలూరు నుండి పర్మిట్ లేకుండా అక్రమంగా ధాన్యంతీసుకొనివెడుతున్న ఒకలారీని ఈ లారీలోఉన్న 22 వేల రూపాయలు విలువగల 110 బస్తాల ధాన్యాన్ని విజయవాడ పోలీసులుస్వాధీనం చేసుకున్నారు.

అసెంబ్లీలో విమర్శ

(1వ పేజీ తరువాయి

కి లిగించలేదనికూడాముఖ్యమంత్రిచెప్పారు

వైద్యశాఖ డైరెక్టర్ కార్యాలయంముందు ఒక ఫెలు గట్టంతు కావడంపై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా మంత్రి చెప్పారు.

శ్రీయుతులు ఎస్ వెంకటరత్నం, వంశా సత్యనారాయణ, వి త్రిక్షిష్టి సి వి కె రావు, ఎస్ శ్రీనివాసులురెడ్డి, ఎం. ఓంకార్ ప్రభృతులు డాక్టర్ రామచంద్రరావుకు జూనియర్ అయినా అధికారంగా ప్రమోషన్ ఇచ్చినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

నగరంలో నేడు

సాయం తం 5 గంటలనుండి 8గంటల వరకు మారేడ్ పల్లిలోని సెయింట్ జాన్స్ చర్చి సమీపంలో కల దివ్య జీవన సంఘం సికిందరాబాద్ శాఖలో స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ప్రార్థనా సమావేశం జరుగుతుంది

నవోదయ సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్వర్యాన నేటి సాయంత్రం 6.30 గంటలకు రవీంద్ర భారతిలో "భూమికోసం" అనే నాటక ప్రదర్శన జరగనున్నది.



భూదానయజ్ఞ బోర్డు అధ్యక్షునిగా సి. వి. చారి నియామకం

హైదరాబాద్, ఆగస్టు 7

ప్రముఖ సర్వోదయ కార్యకర్త శ్రీ సి వి చారిని రాష్ట్ర భూదానయజ్ఞబోర్డు అధ్యక్షులుగా ప్రభుత్వం నియమించినది

శ్రీ సి. వి చారి, నల్లగొండజిల్లా మాదారం గ్రామంలో 1931వ సంవత్సరంలో జన్మించారు. రెండు దశాబ్దాలుపైగా సర్వోదయ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు

స్వర్గీయ స్వామి రామానందతీర్థ పిలుపునందుకుని, శ్రీ చారి హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్‌లోచేరి నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన సత్యాగ్రహ సమరంలో పాల్గొన్నారు. సత్యాగ్రహం చేయడంద్వారా ఆయన రెండుసార్లు అరెస్టు అయ్యారు

1961లో వినోబాభావె ప్రారంభించిన భూదాన యజ్ఞంతో ఆకర్షితులైనారు. పోచంపల్లి గ్రామంనుండి ఆచార్య వినోబా భావే ప్రారంభించిన దర్శాత్మకమైన భూదాన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. అప్పటి నుండి భూదాన ఉద్యమంలో పనిచేస్తున్నారు అతర్వాత 1961లోఆంధ్ర ప్రదేశ్ సర్వోదయమండలి కార్యదర్శి అయ్యారు 1978 వరకు 12సంవత్సరములపాటు ఆపదవిలో ఉన్నారు.

శ్రీ సి. వి. చారి వివిధ సామాజిక, ఇతర నిర్మాణ కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంతో పాల్గొంటున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ నవనిర్మాణ సమితి వ్యవస్థాపక సభ్యులు ఆతర్వాత కొంతకాలం పాటు అసంస్థ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు గ్రామస్వరాజ్య నిధి నీహారు సహాయసంస్థ, బంగ్లాదేశ్ సహాయకసంస్థ, గాంధీ శతజయంతి ఉత్సవసంఘాల కార్యదర్శిగాకూడా వ్యవహరించారు.

జనవాక్యం

9 వేలు జనాభా ఉన్నా విద్యుచ్ఛక్తి లభించదా?

ఆర్యా,

కరీంనగర్ జిల్లా జగిత్యాల తాలూకాలోని మా ఆరవెల్లి గ్రామం జనాభా 9వేలకు పైగా ఉంది ఈతాలూకాలోని గ్రామాలలో రెవెన్యూ రెట్లింపులో రెండవస్థానం ఆక్రమిస్తున్న గ్రామంఇది ఎన్నో వృత్తులవారు ఇక్కడ ఉన్నారుకాని ఇంతవరకు మా గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా కొరకర్యం లేదు. మా గ్రామానికి మూడు కి

జ్యోతిషం, మంత్రశాస్త్రం

ద్వారా రోగములు నరిచేయబడును మీ భవిష్యత్తు జ్యోతిషం ద్వారా సరిగా చెప్ప బడును వ్యాధులు కష్టాలు తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మిత్రత్వానికి ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు మొదలగు వారికి సరైన సలహా పొందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు వేళలు ఉ॥ 8.00 నుండి 12.00సా॥ 4.00 నుండి 8.00 గంటవరకు సంప్రదించండి

ఆర్. శక్తివాలా

బాంపల్లి రైల్వేసేవన్‌వద్ద హైదరాబాద్ ఫోన్ 53497

(Khan & Sons)

శ్రీ పురుషులకు కుభసూచన పెండ్లి కన్న ముందు లేక పెండ్లి తరువాత మీకు సంతానవించిన నరముల బలహీనత లేక అంటు వ్యాధులు గమనించి



శ్రీ డా॥ దేశ్‌ముఖ్ ఎల్.ఎం.ఎస్‌ను సంప్రదించండి పూర్తి యౌవన సంపద పొందండి: నరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మినహాయింపులతో చికిత్స చేయబడును. సమయం: ఉదయం 9-00 నుండి 1-00 వరకు సాయంత్రం 4-00నుండి 8-30 గంటలవరకు

రూప్ క్లినిక్

దిల్‌షాద్ టాకీస్ పక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్ రోడ్, హైదరాబాదు-అం., ప్రమనికః ఆదివారంకూడాతెరచియుండును

సెంట్రల్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫారమ్

(భారత ప్రభుత్వము)

తెల్లలెగ్‌హాన్ స్టెయిన్ మరియుతెల్లఆస్ట్రాలార్ప్ బీడ్‌ల, పెక్కుగుడ్ల నుండిపొదిగిన కోడిపిల్లలు (ఒకరోజుపిల్లలు) లభ్యమవుచు ఆడకోడిపిల్లలకుర2.20/లు స్టెయిట్ రన్ చిక్‌కు రు1.10/-లను ప్యాకింగ్ మరియు రవాణా బార్జీలు అదనం) తెలిపించి సెంట్రల్ పౌల్ట్రీ, బ్రీడింగ్ ఫారం ఆరేమిల్క్ కాలనీ, బొంబాయి-400065, (టెలిఫోను నెం. 892515) నుండి పొందవచ్చును ఈ కోడిపిల్లలకు రాణిఖేత్ రోగంరాకుండా జాగ్రత్తలు తీసుకొనబడినవి వివరాలకు డైరెక్టర్‌ను సంప్రదించవచ్చును

(DAVP 539(35)/74)

ఆకాశవాణి

(1) సరూర్‌నగర్‌లో మా టాన్స్ మిటర్ ఆవరణలో గల పాతంలేని నాలుగు మామిడిచెట్లు 2) హయాత్‌నగర్ టాన్స్‌మిటింగ్ సేవనులో గల 206 39 హెక్టో మీటరు భూమిపై పెరిగిన పద్నగడ్డి పొదలు మరియు కలుపు మొక్కలు (3) సరూర్‌నగర్ టాన్స్‌మిటింగ్ సేవనులో గల 202 34 హెక్టోమీటరుభూమిపై పెరిగిన పద్నగడ్డి పొదలు మరియుకలుపు మొక్కలు కొనుటకు 30-8-1974వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలోగా సీపన్ డైరక్టర్, ఆలిండియా రేడియో సెహాబాద్, హైదరాబాదుచే విడ సీలు కొట్టేవను స్వీకరింపబడును ధరావతు పైకం- ఐటము (1) కు రు 50/- మరియు ఐటము (2) మరియు (3) లకు ఒక్కొక్కదానికి రు 200/-లు ఇతర వివరాలకు పై తెలిపిన టాన్స్‌మిటింగ్ సేవన కార్యాలయము నుండి లేదా ఇంజనీర్ల నుండి పొందవచ్చును

(DAVP 690(117)/74)

ఎ/ఎస్‌డబ్ల్యు/74-75

జిల్లా సాంఘిక సంక్షేమాధికారి (జ) మెదక్ జిల్లా, సంగారెడ్డి

టెండరు ప్రకటన

ప్రభుత్వ అస్పత్రులకు కాగితాలు, బెడ్డింగ్, వస్త్రములు, ఊలు వస్త్రములు, కొయ్య పర్నిచరు, పెన్సెస్ వగైరాలను సరఫరా చేయుటకు సీలువేయబడిన టెండరు ఆహ్వానింపబడుచున్నవి.

టెండర్లను సంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమాధికారి (జ) కి 14-8-74 వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలోగా చేరునటు పంపాలి. మరియు అవి అదేరోజున సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును

వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమాధికారి జి: కార్యాలయమునుండి ఒక్కొక్కటికి రు. 2/- లను చెల్లించి 12-8-1974వ తేదీ మధ్యాహ్నం 1-30 గంటలలోగా పొందవచ్చును.

జిల్లా సాంఘిక సంక్షేమాధికారి (జ) మెదక్ జిల్లా, హెడ్‌క్వార్టర్స్ సంగారెడ్డి

కోరమండల్ ఎరువుల ఫ్యాక్టరీ విస్తరణ వచ్చే యేడాది పూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 7

విశాఖపట్టణంలో కోరమాండల్ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ విస్తరణ కార్యక్రమం వచ్చే సంవత్సరంలో పూర్తికాగలదని పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ వెంకట్రావు విధాన సభలో చెప్పారు

ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తిని కావాలని తగ్గించలేదని శ్రీ వి శ్రీకృష్ణకు మంత్రి సమాధానం చెప్పారు

1973-74 సంవత్సర కాలంలో విద్యుచ్ఛక్తి సరఫరాలో తరచు అంతరాయం కలగడంవల్ల యూరియా అమోనియా ఫాస్ఫేట్ రెండింటి ఉత్పత్తి తగ్గినదని మంత్రి చెప్పారు

రాష్ట్రంలో అవసరాల దృష్ట్యా ఉత్పత్తి పద్ధతిలో మార్పుచేసారని, యీ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే ఎరువులలో 75 శాతం రాష్ట్రంలోనే కేటాయిస్తున్నారని మంత్రి వివరించారు

కులాధిపతి, కులపతి

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పి టి ఐ)

హిందీలో ఇకనుండి విశ్వవిద్యాలయాల చాన్సలర్లను "కులాధిపతు"లని వైస్‌చాన్సలర్లను "కులపతుల"ని వ్యవహరిస్తారు

ఇంతవరకు చాన్సలర్‌ను కులపతి అని వైస్‌చాన్సలర్‌ను ఉప కులపతి అని వ్యవహరించారు.

ప్రభుత్వం ఇటీవలే ఈ మార్పును చేసినట్లు విద్యాశాఖమంత్రి శ్రీ నూరుల్ హసన్ నిన్న లోక్‌సభలో తెలియజేశారు

హైదరాబాద్ విశ్వవిద్యాలయ చట్టంలో వైస్‌చాన్సలర్ అనే మాటకు ఉపకులపతి అని పొరపాటున వాడినందున, పార్లమెంట్ అనుమతితో దీనిని సవరిస్తామని ఆయన చెప్పారు.

నిజామాబాద్ జిల్లాలో ఎరువుల పంపిణీకి రామగోపాలరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు ఆగస్టు 7

నిజామాబాద్ జిల్లాలోని గోదావరులో పుష్కలంగా ఎరువులున్నప్పటికి పంపిణీ విధానంలో లోపం వల్ల అసలు రైతులకు అందడం లేదని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ టి కె పెంటయ్యకు వ్రాసిన ఒక లేఖలో ఆరోపించారు

నిజామాబాద్ జిల్లాలో రెండుకోట్ల రూపాయలు విలువచేసే రెండు లక్షల బస్తాలఎరువులు నిలువఉన్నాయని, కేవలం కామారెడ్డిలోనే 80 వేల బస్తాల ఎరువులు నిలువ ఉన్నాయని, కాని ఏఓక్క డీలర్ కూడా వీటినిరైతులకు సరఫరా చేసేస్థితిలో లేరని ఆయన అన్నారు

రెండు, మూడు వారాలలో ఎరువుల సరఫరా జరగక పోయినట్లయితే ఇటుపైరు దెబ్బతినడమే కాకుండా అటు రెండు కోట్ల రూపాయలు విలువచేసే ఎరువులు వృధా అవుతాయని శ్రీ రామగోపాలరెడ్డి పేర్కొన్నారు

పరిస్థితి చేయిదాటక మునుపే ఎరువుల సరఫరాకు చర్యలు గైకొనాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.

కోరుట్లలో 'కుండలినీ జ్ఞానయోగాశ్రమ' ప్రవేశోత్సవం

కోరుట్ల, ఆగస్టు 7

కరీంనగర్ జిల్లా, కోరుట్లలో అవధూత శ్రీ గోవిందగిరి స్వామి నిర్మించిన కుండలినీ జ్ఞానయోగాశ్రమ' ప్రవేశోత్సవం ఇటీవల జరిగినది

అనంతరం శ్రీ గోవిందగిరి స్వామి అధ్యక్షతన జరిగిన సభలో ఆయనశిష్యులు శ్రీయుతులు అందే వెంకటరాజం, రామగౌడు, రాగి చిన్నయ్య, గోనెవిఠల్ కుండలినీ జ్ఞాన యోగవైశిష్ట్యం, ఆశ్రమ ప్రాశస్త్యం గురించి ప్రసంగించారు

ఆ రోజు పేదలకు అన్నదానంచేసారు

మహిళాసభ బి. ఇడి. విద్యార్థినులకు పతకాలు

హైదరాబాద్ ఆగస్టు 7

స్థానిక ఆంధ్రమహిళా సభకు చెందిన బి ఇడి కళాశాలకు ఈసారికూడా బంగారు పతకం లభించినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు గత మే నెలలో నిర్వహించిన బి ఇడి పరీక్షలలో పై కళాశాలకు చెందిన కుమారి మధూదుగల్, శ్రీమతిసి పాచలోపాధ్యాయ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. మరో 29 మంది అభ్యర్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈ కళాశాలనుండి పరీక్షకు కూర్చున్న అభ్యర్థులలో 98 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు

రేపు ఢిల్లీలో యువజన మహాసభ

న్యూఢిల్లి, ఆగస్టు 7 పి.టి.ఐ

పదాన్ శ్రీమతి ఇందిరాగాంధీ ఎల్లుండి దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చే రెండులక్షలమంది యువజనుల సభలో పసంగిస్తారు కాంగ్రెస్‌పార్టీవిద్యార్థి విభాగమైన జాతీయ విద్యార్థి సంఘం (ఎన్.ఎస్.యు.ఐ) ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది.

మిర్యాలగూడలో స్పందన సాహితి ప్రారంభోత్సవం

మిర్యాలగూడ, ఆగస్టు 7

స్థానిక సాహితి సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవం నటివల ఇక్కడ శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్‌లో జరిగింది

ప్రముఖ నవలా రచయిత శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు ఈ సంస్థను ప్రారంభోత్సవం చేశారు

సంస్థ నిర్వాహకులు శ్రీయుతులు కె వాసు పి సుదర్శన్, చెన్నూరి నాగరాజు కె శేషులు కథాసంకలనం "పాతకిలాలు. కొత్త పాళీలు" ను శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ ఆవిష్కరించారు

బి డి వో శ్రీ కిన్నెర సాయన్న కవితా సంకలనం "సత్యం, శివం, సుందరం"ను శ్రీ ఇందగంటి శ్రీకాంత శర్మ ఆవిష్కరించారు

మహబూబ్‌నగర్ యువసాహితి కథా సంకలనం "ముళ్ళ గులాబి" ని శ్రీ డి. వెంకట్రామయ్య ఆవిష్కరించారు

శ్రీమతి పరిమళా సోమేశ్వర్ ప్రసంగిస్తూ సారంభంలోనే మూడు పుస్తకాలు అచ్చువేసిన స్పందన సాహితిని అభినందించారు

రాజీనామా చేయకపోతే పదవినుండి బర్తరఫ్

నిక్సన్‌కు స్పష్టం చేయాలని రిపబ్లికన్ నాయకుల యోచనలు

వాషింగ్టన్, ఆగస్టు 7 (రాయిటర్)

అధ్యక్షుడు నిక్సన్‌ను పదవికి రాజీనామా చేయడమో లేక బర్తరఫ్ కావడమో ఎంచుకోవలసిందని స్పష్టంచేసూ సందేశం పంపే విషయం సెనెట్‌లోని రిపబ్లికన్ పార్టీ (అధికారపక్షం) నాయకులు చర్చిస్తున్నారు

రాజకీయంగా ఎంతో విపత్కర పరిస్థితిలోఉన్న విషయం నిక్సన్ గుర్తించేట్టు చేయాలని నిన్న ప్రారంభమైన యత్నాలు నేడు కూడా కొనసాగుతున్నాయి రాజీనామా చేయవలసిందని నిక్సన్‌ను కోరుతున్నవారి సంఖ్య పెరుగుతున్నది.

పార్లమెంటు దిగువసభ తనను అభిశంసించడం తథ్యమేనని తేలడంతో సెనెట్ విచారణ దశలో గట్టిగా ప్రతిఘటించాలని సంకల్పించినట్టు మంత్రివర సమావేశంలోనిన్న నిక్సన్ ప్రకటించడంతో సెనెట్‌లోని రిపబ్లికన్ ప్రముఖులు సమాలోచనలు ప్రారంభించారు నిక్సన్‌ను పదవి నుండి తొలగించడానికి సెనేట్‌లో మూడింట రెండువంతుల సభ్యులు ఆమోదించడం అవసరమౌతుంది.

సెనేట్ రిపబ్లికన్ నాయకుల సమావేశంలో మితవాదవర ప్రముఖుడు సెనేటర్ బారిగోల్డ్‌వాటర్ కూడా పాల్గొనడానికి రాజకీయ వరాలవారు ప్రాముఖ్యం ఇస్తున్నారు

సెనేటర్ గోల్డ్ వాటర్ అధ్యక్షుడు నిక్సన్ సన్నిహితులలో ముఖ్యులు. సెనేట్ విధాన నిర్ణాయక సంఘంలో ఆయన సభ్యుడు ఈ కమిటి నిన్న సమావేశమైనది. ముందుగా రాజీనామా చేయకపోతే దోషిగా నిరాకరణకు గురౌందే ప్రమాదం ఉన్నదని తాము అభిప్రాయ పడుతున్నామని తెలుపడానికి ప్రతినిధి వర్గాన్ని వైట్ హౌస్‌కు పంపే విషయం ఈ కమిటి చర్చించినది

విచారణజరిగితే ఉత్పన్నమయ్యే ప్రమాదాలను అధ్యక్షుడు నిక్సన్ గుర్తించకపోవడం వల్ల కమిటి సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారని కమిటీ అధ్యక్షుడు సెనేటర్ కాన్‌టవర్ ప్రకటించారు.

వాటర్‌గేట్ కేసులో సాక్ష్యాన్ని కప్పిపుచ్చడానికి తన తోడ్పాటు ఉన్నట్టుఒప్పుకోవడంతో సెనేట్‌లోమూడవవంతుసభ్యుల మద్దతుపొందే అవకాశాన్ని నిక్సన్ కోల్పోయారని రిపబ్లికన్ నాయకులు భావిస్తున్నారు

అభిశంసన తీర్మానంలో ప్రతిమాంశానికి అనుకూలంగా తాను వోటుచేసానని పార్లమెంటులోని దిగువసభలో రిపబ్లికన్ పార్టీ నాయకుడు ప్రకటించారు -

పార్లమెంటు దిగువసభలోని సభ్యులు పలువురు రాజీనామా చేయవలసిందని నిక్సన్‌నుకోరారు. అభిశంసన తీర్మానానికి అనుకూలంగా వోటుచేస్తామని ఇప్పటికే చాలా మంది సభ్యులు ప్రకటించారు

నిక్సన్ రాజీనామా చేయడం ద్వారా బయటపడడానికి చేసే యత్నాలను డెమోక్రటిక్ పార్టి నాయకులు వ్యతిరేకిస్తున్నారు

అయితే అభిశంసన తీర్మానంపై చర్చ జూలై రోజుల్లో పూర్తి చేయడానికి వీలున్నదని పార్లమెంటు స్పీకర్ కార్ల్ అల్బర్ అన్నారు

సెనేట్‌లో విచారణ పది రోజుల నుండి మూడు వారాలోగా పూర్తి చేయవచ్చునని డెమోక్రటిక్ పార్టి నాయకుడు మైక్ మాన్స్‌ఫీల్ అన్నారు.

ఎరువుల పంపిణీ ఏర్పాట్లలో రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ

న్యూఢిల్లి, ఆగస్టు 7 పి టి ఐ.

రాష్ట్రంలో ఎరువులను ఎలా పంపిణీ చేసుకోవాలనే విషయమై రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయాలు తీసుకొంటాయని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ వి సి షిండే నేడు రాజ్యసభలో చెప్పారు

దేశంలో తయారైన ఎరువులనుండి, విదేశాలనుండి దిగుమతి చేసుకున్న ఎరువులనుండి రాష్ట్రాలకు కోటాలను కేటాయిస్తున్నట్టు మంత్రి తెలియజేశారు

ఎరువుల పంపిణీకి రేషన్ కార్డుల పద్ధతిని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించలేదని ఆయన వివరించారు

సర్దార్ పటేల్ కాలేజీలో చర్చాగోష్ఠి

సికింద్రాబాద్ ఆగస్టు 7

రాజకీయ నాయకుల శౌర్యం వల్ల పాలనా వ్యవస్థలో అవకతవకలు ఏర్పడుతున్నాయని సర్దార్ పటేల్ కాలేజి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి శ్రీ పాలీస్ భాదిరీ అన్నారు

కాలేజి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌందర్య అధ్యయన బృందం చర్చాగోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం చెప్పారు

కాలేజి అధ్యాపకులు, విద్యార్థులు మొత్తం 18 మంది ఈ గోష్ఠిలో పాల్గొన్నారు

ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎమ్. గోవర్ధన్ ఈ గోష్ఠిని ప్రారంభించారు ఇటిగోష్ఠుల విద్యార్థుల మనోవికాసానికి అవకాశం కల్పిస్తాయని ఆయన అన్నారు నూరుశాతం తరగతులకు హాజరౌతూ పరీక్షలలో అత్యధిక శాతం మార్కులు సంపాదించుకున్న ఇద్దరు రెండవ సంవత్సరం విద్యార్థి శ్రీ సాయిబాబాకు ప్రిన్సిపాల్ ఒక మెమెంటో బహూకరించారు.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రయత్నాలు దేశంలో ఆర్థిక ప్రగతి పొద్దుపొడుచుందనీ ఆశచూపించాయనీ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గడిచిన 27 ఏళ్లకాలం ఆర్థిక అసమానతలను మరింతగా పెంచిందనీ ఆయన అన్నారు

వెస్ట్ ప్రిన్సిపాల్ శ్రీ ఆనందరావుతోటి గోష్ఠిని ప్రారంభిస్తూ ఎన్నికలు వచ్చినప్పుడల్లా దేశ ఆర్థిక అభివృద్ధిని గురించి వాగ్దానాలు ఇచ్చుతాయనీ, దానికి కొన్ని విధానాలు నిర్ణయించినా వాటిని పాలనా వ్యవస్థ అమలు జరపడం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనీ అన్నారు

ఎకానమిక్స్ అధ్యాపకుడు శ్రీ బసవలింగప్ప కెమిస్ట్రీశాఖ అధిపతి శ్రీ జి వెంకటేశ్వరరావు ప్రభృతులు కూడా ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

దుద్దెడ చేనేత సహకార సంఘం

దుద్దెడ, ఆగస్టు 7

మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకా దుద్దెడ చేనేత సహకార సంఘం కార్యవర్గ సభ్యులుగా క్రిందివారు ఎన్నికైనారు

శ్రీయుతులు చెన్నూరి బాలయ్య (అధ్యక్షుడు) రాజగిరి నర్సయ్య (ఉపాధ్యక్షుడు) బొజ్జ రాజయ్య (కార్యదర్శి) కడకొండ అగయ్య (కోశాధికారి.)

బింగి బాలమల్లు జెట్టి శంకరయ్య దేవంపల్లి బాలరాం, దాసరి వెంకటయ్య, దాసరి దినవర్యయ్య, తోటెట్టి మల్లారి, మంగళపల్లి ఎల్లదాసు ఇతర కార్యవర్గ సభ్యులు)

నెలరోజుల్లో బేసిక్ హెల్త్ వర్కర్ల ఉద్యోగాలను క్రమబద్ధంచేసే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 7

మలేరియా నిర్మూలన పథకం క్రింద పనిచేసే బేసిక్ హెల్త్‌వర్కర్ల ఉద్యోగాలను నెల రోజులలోగా క్రమబద్ధం చేయాలని వైద్యశాఖ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు వైద్య ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు విధానసభలో ప్రకటించారు.

బేసిక్ హెల్త్‌వర్కర్ల పథకం 1968 లో అమలుపరించబడింది. అయితే నిధుల అందుబాటునుబట్టి 80 రూపాయలు-190 రూపాయల వేతనాల స్కేలులో వారి ఉద్యోగాలను సరఫరాచేస్తామని నిర్ణయించినట్టు మంత్రి వివరించారు.

ఎంతో సత్యనారాయణ, మందవాటి నాగిరెడ్డి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ మంత్రి పైవిధంగా చెప్పారు

మలేరియా నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన రెండు వేల మంది బేసిక్ హెల్త్ వర్కర్లకు చాలా అన్యాయం జరుగుతున్నదని ప్రధానంగా ప్రసరిస్తున్నప్పటికీ ఇంతవరకు వారికి వేతనాల స్కేలు నిర్ణయించడంగానీ ఉద్యోగాలను క్రమబద్ధం చేయడంగానీ జరగలేదని అంతకు ముందు శ్రీ పంతా సత్యనారాయణఅన్నారు.

డి. బి. ఆర్. మిల్స్‌లో యూనియన్‌కు గుర్తింపు

హైదరాబాదు, ఆగస్టు 7

నగరంలోని డి బి. ఆర్. మిల్స్‌లో మెజారిటి యూనియన్‌గా ఐ ఎన్ టి. యు సి.కి అనుబంధించిన టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ ఉన్నదని ఈ కార్మిక సంఘంలో వివిధ యూనియన్లకు ఉన్న సంఖ్యా బలాన్ని పరిశీలించిన తర్వాత రాష్ట్ర లేబర్ కమిషనర్ ప్రకటించారు.

శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షుడుగా ఉన్న టెక్స్‌టైల్ లేబర్ యూనియన్ సంఖ్యాబలం 1676. శ్రీ టి అంజయ్య నాయకత్వంలోని డి బి ఆర్ కామ్‌గార్ యూనియన్ సంఖ్యా బలం 665 ఉన్నదని లేబర్ కమిషనర్ ప్రకటించారు.

ఐ. ఎన్. టి యు సి.కి అనుబంధించిన కార్మిక సంఘానికి హృదయ పూర్వకమైన మద్దతునిచ్చి టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్‌కు మెజారిటి సాధించి పెట్టనందుకు యూనియన్ నాయకులు శ్రీఆర్ వీరయ్య, శ్రీ జి యాదగిరి కార్మికులకు తమ అభినందనలు తెలియ జేశారు.

పంటలు నష్టమైతే వడ్డీ మినహాయింపు

చిన్న రైతులకు సౌకర్యానికై రిజర్వ్‌బ్యాంకు చర్చలు

న్యూఢిల్లి ఆగస్టు 7 పి టి ఐ)

చిన్న రైతులకు రుణాలిచ్చే విధానంలో మార్పులు తెస్తాయనీ, ప్రకృతి సిద్ధమైన ఉపద్రవాల వల్ల పంటలు నష్టపోయిన సందర్భాలలో వడీమినహాయింపు సౌకర్యం కల్పించాలనీ రిజర్వ్ బ్యాంకు నియమించిన అధ్యయన బృందం సిఫార్సు చేసింది

రెండు లేక అంతకన్న ఎక్కువ సంవత్సరాలపాటు వరుసగా ఉపద్రవ పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చిన రైతుల విషయంలో ఆ బాకీలనే రద్దుచేసే అవకాశాలను పరిశీలించాలనికూడా అధ్యయన బృందం సిఫార్సు చేసింది

కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ పి షిండే నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయం వెల్లడించారు

దేశంలో సహకార సంస్థలద్వారా రైతులకిచ్చిన స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలను తిరిగి వసూలు చేయడంలో చాలా కాలంగా ఉండి పోతున్న బకాయిల కారణాలపై పరిశీలన జరిపిన రిజర్వ్ బ్యాంక్ అధ్యయన బృందం పై సిఫార్సులు చేసిందని ఆయన చెప్పారు.

శ్రీ గురుముఖ్‌సింగ్ అడిగిన ప్రశ్నకు శ్రీ షిండే జవాబిస్తూ వ్యవసాయ రుణాల విషయంలో అధ్యయన బృందం చేసిన వివిధ సిఫార్సులను గురించి వివరించారు.

పంట తెగుళ్ళను ముందుగా తెలుసుకునే పద్ధతి

(ఆంధ్రభూమి విలేఖరి)

విశాఖపట్టణం, ఆగస్టు 7

పైర్లకు వచ్చే చీడలు, ఇతర తెగుళ్ళను ముందుగానే కనిపెట్టి వాటినుండిపంటలను రక్షించుకోవడానికి అవకాశాలు ఉన్నాయని పూనాలోని వ్యవసాయానికి సంబంధించిన జాతీయ పరిశోధనా వ్యవహారాల నిపుణుడు శ్రీ ఎస్ వెంకటరాయన్ చెప్పారు.

పవన్ డస్టర్లు



* తక్కువ ధర, వాడుకలో పొదుపు
* అమర్చుట సులభము. విడిభాగములు తేలికగా దొరుకును

ప్రత్యేకతలు:
* సరిగా కావలసినబోట తగు మోతాదులో సమానముగా చల్లుట
* కూలీ ఖర్చు తక్కువ
* మందుల వాడకంలో పొదుపు
* శ్రమలేకుండా రోజుకు 8 ఎకరములకు తక్కువ కాకుండా చలవచ్చు.

చిన్నపిల్లలు కూడ తేలికగా ఉపయోగించవచ్చు

మైక్రో ఫర్టిలైజర్స్ అండ్ ఎల్లైడ్ ఏజన్సీ

8-6-109 న్యూసెన్సు కాలేజి దగ్గర, బాలాజీనగరు, హైదరాబాద్-029

ఫోన్ 58596

మా డస్టరులు అమ్ముటకు డీలర్సు కావలయును.

(A.A.)

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

నెం. 667/ ఎ4/ సిటి/ 74

బహిరంగ ప్రకటన

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులలో ఆస్తి పన్నుల విధింపు భూములు మరియు భవనములపై పన్నులు)

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితిలో గల భూములు మరియు భవనాలన్నిటిపై 1-4-1974 వ తేదీ నుండి ఆస్తి పన్నును మార్పు చేయబడిన రేట్ల ప్రకారం విధించుటకు సంబంధించి ఆక్షేపణలు మరియు సలహాలను ఆహ్వానిస్తూ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌చట్టం 1955 హైదరాబాదు 1956 సంవత్సరపు II వ చట్టం, సెక్షన్ 198 సబ్ సెక్షన్ (i) తో కలిపిచదివిన పై చట్టం సెక్షన్ 197 సబ్ సెక్షన్ (i) మరియు సెక్షన్ 199 మరియు సబ్ సెక్షన్ (1) మరియు (ii) అనుసరించి బహిరంగ ప్రకటన ప్రచురింప బడినందున

మరియు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కుపంపిణీ ఆక్షేపణలను పరిశీలించి 29-6-1974 తేదీ గల నెం 197వ తీర్మానంలో 1-4-1974 వ తేదీ నుండి మార్పు చేయబడిన రేట్ల ప్రకారం ఆస్తి పన్నును విధించుటకు 1974 జూన్ 29 వ తేదీన అంగీకారం నిశ్చయించుకొన్నందున.

శ్రీ కె సుబ్రమణ్యం ఐ ఏ ఎస్ స్పెషల్ ఆఫీసరు, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు అను నేను హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 1956 సంవత్సరపు హైదరాబాదు చట్టం I, సెక్షన్ 198 సబ్ సెక్షన్ (2) ప్రకారం కోరబడిన విధంగా దిగువ ప్రకటన ప్రచురించుచున్నాను.

ప్రకటన

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితిలో గల భూములు మరియు భవనాలన్నిటిపై 1-4-1974 వ తేదీ నుండి దిగువ తెల్పినట్లుగా నూతన రేట్ల ప్రకారం ఆస్తి పన్ను విధింప బడును

వార్షిక రేటి యబుల్ విలువ రు.	సామాన్య పన్ను	కన్సర్వెన్సీ పన్ను	లైటు పన్ను	డ్రైనేజి పన్ను	మొత్తం
రు 180/-ల వరకు	మినహాయింపు బడినది				
181 నుండి 1200	2%	9%	8%	8%	17%
1201 నుండి 2400	4%	9%	8%	8%	19%
2401 నుండి 3600	7%	9%	8%	8%	22%
3601 మరియు అంతకు పైగా	15%	9%	8%	8%	30%

కె. సుబ్రమణ్యం
స్పెషల్ ఆఫీసర్
హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

పాతనాల పన్నులో సగం రోడ్ల అభివృద్ధికోసం వినియోగించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 7

మోటారువాహనాలపై పన్నుద్వారావచ్చే ఆదాయంలో 50 శాతం రోడ్ల అభివృద్ధికోసం వినియోగించాలని రాష్ట్రవిధాన సభలో చాలామంది సభ్యులు నేడు ప్రభుత్వాన్ని కోరారు

ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శ్రద్ధ చేసుకొని కావలసినంత ద్రవ్యంసమకూరితే 50 శాతం కంటే అధిక మొత్తాన్నే రోడ్ల కోసం ఖర్చుపెట్టాలన్న సంకల్పం ప్రభుత్వానున్నదని అన్నారు

రాష్ట్ర రహదారుల కోసం 11 కోట్ల నిధులు కేటాయించాలని సభ్యులు కోరారు.

నిధుల పరిమితుల తోసం వాయిదాకోరు కేటాయించినామని అయన తెలిపారు

అంతకుముందు శ్రీ నల్లూరి శ్రీనివాసులురెడ్డి ఆడిగిన మూల ప్రశ్నకు రవాణాశాఖమంత్రి శ్రీ నాగిశెట్టి బాబ్జాది బొక్కారావు సమాధానమిస్తూ గత సంవత్సరం మోటారు వాహనాల పన్నుద్వారా 80 కోట్లు ఆదాయం వచ్చినదని ఈ సంవత్సరం 24కోట్లు రాగలదని చెప్పారు ఈ మొత్తాని సాధారణ నిధులకు మళ్ళించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు

రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందనీ వాటిని మెరుగుపరచడానికి అధిక నిధులు కేటాయించాలని సభ్యులు కోరారు.

హైకోర్టు న్యాయమూర్తుల ఉద్యోగ స్థితిగతులను మెరుగుపరచే యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పి టి ఐ)

హైకోర్టు న్యాయమూర్తుల ఉద్యోగస్థితిగతులను మెరుగుపరచే ఒక ప్రతిపాదనను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే నిన్న లోక్‌సభలో చెప్పారు.

ప్రభుత్వ ప్రతిపాదనను "అతి త్వరలోనే" తలియ జేయగలమని ఆశిస్తున్నట్లు అయన శ్రీ పెంబేటంటి వెంకటసుబ్బయ్య అనుబంధ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

జీతభత్యాలు, ఉద్యోగ స్థితిగతులు అంత ఆకర్షణీయంగా లేకపోవడంవల్ల, న్యాయవాదులలో తగిన వ్యక్తులు ఈ పదవులకు రావడంలేదని సభ్యుడు వ్యక్తపరచిన అభిప్రాయంతో మంత్రి ఏకీభవించారు.

డాక్టర్ సుధాకర్ రావుకు మెడికల్ సైన్సెస్ అకాడెమీ సభ్యత్వం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7

డాక్టర్ వి సుధాకర్‌రావు ఇండియన్ అకాడెమీఆఫ్ మెడికల్ సైన్సెస్‌సంస్థ సభ్యుడుగా ఎన్నికైనారు.

ఆయన నీలోఫర్ హాస్పిటల్‌లోని బాలల విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

అమెరికన్ అకాడెమీ ఆఫ్ పెడియాట్రిక్స్ ఫెలోషిప్ ఆయనకు గత సంవత్సరం ఏప్రిల్‌లో లభించింది. రాష్ట్రంనుండి ఫెలోషిప్ పొందినవారిలో అయన 18వ వ్యక్తి.

ఇండియన్ అకాడెమీఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థలో సభ్యత్వం ఇదివరలో నీలోఫర్‌హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ హరిశ్చంద్రకు లభించింది.

కోస్తాఆంధ్రలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 40 కోట్లు

రాజమండ్రి, ఆగస్టు 7 (పి టి ఐ)

కోస్తాఆంధ్రలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై ఐదవ ప్రణాళికలోనలభై కోట్లరూపాయలు కేటాయించినట్లు కోస్తాఆంధ్రా ప్రాంతీయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇక్కడ ఏర్పాటయిన జిల్లాఅధికారులు, పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశంలో పాల్గొంటూ, ఆంధ్రప్రాంతంలోని మొత్తం 80 తాలూకాలలో 23 తాలూకాలు వెనుకబడిన తాలూకాలుగా వర్గీకరించారని అయన చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లాకలెక్టర్ శ్రీ సి ఎస్ రంగారావు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో ఆముదాల ఉత్పత్తి 131 శాతం పెరిగినట్లు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 7

రాష్ట్రంలో గత సంవత్సరం ఆముదపు గింజల ఉత్పత్తి 131 శాతం పెరిగిందని ఆదివారం ఇక్కడ 21 వేల ఒన్నుల ఆముదపుగింజలను ఉత్పత్తి చేసారు స్వల్ప కాలంలో అధిక దిగుబడినిచ్చే రకాలను అవలంబించడం వల్ల ఈ మూడువేల ఎకరాలలో పండించారు.

కేంద్ర చమురుగింజలఅభివృద్ధి సంఘం సమావేశంలో ఈ విషయం తెలియజేసారు.

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ అడిషనల్ సెక్రటరీ డాక్ ఎస్ ఎ అమూర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. గత 8వ తేదీన ఈ సమావేశం జరిగింది.

ఐదవ ప్రణాళికాకాలంలో 10 రాష్ట్రాలలోని 26 జిల్లాలలో నూనెగింజల ఉత్పత్తిని పెంచే ప్రత్యేక కార్యక్రమాలను అమలు జరుపుతారు. 1979 74వ లోగా మొత్తం 23 లక్షల హెక్టార్లలో ఈ కార్యక్రమాలను అమలు చేస్తారు. 1978-74లో 9 లక్షల హెక్టార్లలో నూనెగింజల పంటలు వేసారు.

నిజామాబాద్ బ్యాంక్ కౌంటర్ వద్ద చోరీ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఆగస్టు 7

వేపి రోడులోగల ఒక బ్యాంక్ కౌంటర్ వద్ద డబ్బును లెక్కపెటుకుంటున్న కిరసనాయిలు డీలరు ఎదుట ఒక నోటు పారవేసి అతను దానిని తీసుకోవడానికి ముందుకువంగగానే చేతికి అందిన రూపాయల నోటను తీసుకొనివరుగెత్తినదొంగను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పినారు.

కొన్ని రోజుల నుండి పట్టణములోని బస్ స్టాండు, సినిమాల వద్ద జేబుదొంగలు మరుతుగా జేబులు కత్తిరిస్తున్నారు.

రుణాల సలహా సంఘ సభ్యుడుగా చక్రధరరావు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, ఆగస్టు 7

శాసన సభ్యుడు డాక్టర్ చక్రధరరావును మునిసిపల్ రుణాల సలహా సంఘ సభ్యుడుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మునిపల్ పరిపాలనాశాఖ సలహా సంఘంలోనూ ఆరోగ్య విద్యాశాఖల సలహాసంఘంలోనూ ఆయన ఇదివరకే సభ్యులుగా ఉన్నారు.

బుధగ్రహంపై భూముల అమ్మకం

కాలిఫిటీ (కాలిఫోర్నియా), ఆగస్టు 7 (యు పి ఐ)

బుధగ్రహంపై భూముల అమ్మకాన్ని పసిఫిక్ ఖగోళ శాస్త్రవేత్తల సంఘం నిన్న ప్రారంభించింది. ఎకరం భూమికి 10 డాలర్ల నుండి (7ఏ రూపాయలు) ధరలు పలకవొచ్చు.

ఖగోళ శాస్త్ర పరిశోధనల్లో ఈ సంస్థ 1889లో అవతరించి తప్పదిదాకా ఆ రంగంలో కృషి చేస్తున్నది.

బుధగ్రహం గురించి ఇటీవల ప్రయోగించిన మారినర్ రోదసీ నౌకవల అక్కడి వాతావరణం గురించి తెలిసిన సమాచారం దృష్ట్యా ఈ సంస్థ నిధుల సేకరణకై ఈ ఉద్యమం తలపెట్టింది.

పోలీసు ఇన్‌స్పెక్టర్ పై హత్యానేరం విచారణ ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7

45 సంవత్సరాల వయసుగల ఒక మహిళను హత్య చేసినట్లు ఆరోపణపై పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎమ్ ఎస్ వి బాబుపై విచారణ నగర సెషన్స్ కోర్టులో ప్రారంభమైనది.

శ్రీమతి సీతామహాలక్ష్మి అనే గృహిణితో శ్రీ బాబుకి స్నేహం ఉండేదని ఆమె భర్త ఉళ్ళోలేని రోజున వాండ్లకిచ్చిన డబ్బు, బాడ్డరిమధ్య జాగ్రత్తలు జరిగినవి. ఆమె లోపలికివెళ్ళి బట్టలపై కిరోసిన్ పోసుకొనినిప్పాగా అయన అగిపుంగీచి ఆమెపై వేయాడనీ ఆమె తదుపరి మరణించిందనీ ప్రాసిక్యూషన్ వారు వాదిస్తున్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె శ్రీపతి రావు శ్రీ సత్తూర్ చంద్రశేఖర్ ప్రాసిక్యూషన్ నిర్వహిస్తున్నారు.

మార్క్సిస్టు విజ్ఞానసమితి మహాసభలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7

మార్క్సిస్టు విజ్ఞాన సమితి రాష్ట్ర మహాసభలు ఈనెల 24 25 తేదీలలో జరుగుతాయి. "భారతదేశంలో విప్లవావకాశాలు" అనే శీర్షికపై మహాసభలలో సదస్సు నిర్వహించనున్నారు.

విజ్ఞాన శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా సంస్థ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్ వాంపేన్ జహీర్ అధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటైనది. ప్రొఫెసర్ దేవీ ప్రసాద్ చట్టోపాధ్యాయ, ప్రొఫెసర్ పార్థ సారథి, శ్రీ ఎస్. జి. సర్దేశాయి, శ్రీ మెహిత్ సేన్, శ్రీ సుధాకర్ రెడ్డి భారత దేశంలో విప్లవావకాశాలపై ప్రసంగ వ్యాసాలు సమర్పిస్తారు.

తడవద్ద తెల్లసిమెంట్ ఫ్యాక్టరీఏర్పాటుకు అనుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 7

నెలూరు జిల్లా తడిలో తెల్ల సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు పాత్యాం సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతి పత్రం జారీ చేసారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ సి హెచ్. వెంకటాపు నేడు రాష్ట్ర విధానసభ సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా యీ విషయం చెప్పారు. రాయి తవ్వుకోవడానికి ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వం కౌలు ఇచ్చినతరువాత ఫ్యాక్టరీ ఏర్పాటుకు మూడేళ్ళు పడుతుందని మంత్రి చెప్పారు.

రెడుకోట వ్యయంతో నిర్మించే యీ ఫ్యాక్టరీ 1603 మందికి ఉపాధి కల్పిస్తుందని, సాలుకు 45 వేల టన్నుల సిమెంట్ ఉత్పత్తి చేస్తుందని 25 లక్షలవిలువయంత్రసామగ్రి దిగుమతి చేసుకోవాలని మంత్రి చెప్పారు.

సుప్రీంకోర్టు మాజీ జడ్జీకు అధికరణం ఎగువతో చేసుకున్నారని శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు. తగుచర్యలు గైకొంటామని మంత్రి హామీ ఇచ్చారు.

స్వతంత్ర వృత్తులవారి ఆదాయాలపై సమాచార సేకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7 (పిటిఐ)

న్యాయవాదులు డాక్టర్లు, బార్టర్ అకౌంటెంట్లు, ఇంజినీర్లు, కంట్రాక్టరు వంటి స్వతంత్ర ఉపాధులు కలవారిలో ఆదాయపన్ను చెల్లించవలసిన వారిలో, ఇంకా చెల్లించకుండా ఉన్నవారిని గురించిన సమాచారం సేకరించడానికి గట్టి కృషి జరుగవలసిందిగా ఆదాయపన్నుశాఖ కమిషనర్లకు ఆదేశాలు జారీ అయినవి. ఈ కృషి ఇప్పటికే వాగ్రంభమైనది.

ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ కె. ఆర్ గణేశ్ నిన్న రాజ్యసభలో శ్రీ కె. సింగ్‌దేవ్ ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

సింగనూర్ ప్రాజెక్టు ప్రాథమిక సర్వే పూర్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, ఆగస్టు 7

సింగనూరు ప్రాజెక్టు నిర్మాణానికై ప్రాథమిక గర్భాపు జరిగిందని పూర్తి దర్యాపు జరగవలసివుందని, అందులకై ఒక స్పెషల్ డివిజనును నియమించడం జరుగుతుందని, నిజామాబాదు నియోజకవర్గశాసన సభ్యుడు డాక్టర్ వి చక్రధరరావుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

అయిదవ పంచవర్ష ప్రణాళికలో నిజాంసాగర్ పాతకు అభివృద్ధికై నాలుగున్నర కోట రూపాయలను కేటాయించిందని 1974-75 సంవత్సరం బడ్జెటు యెస్టిమేట్సులో పేర్కొంటూ ప్రాజెక్టుకై 14 కోట రూపాయలు కేటాయించినట్లు డాక్టర్ చక్రధరరావుకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

తామర, ఎక్జిమా వంటి పొక్కులు, ఎతెలిట్స్ ఫుట్, మొటిమలా?

నేడే నిక్పోడర్మ్ వాడండి.

2 సైజులలో దొరుకును

నేడు 100 వ రోజు

SANGAM CINEMA (AIR-CONDITIONED)

Phone: Cinema: 6277 Res: 32781

Managing Partner: B. RAMASWAMY
Prop: M/s. P. R. ENTERPRISES

Character: 22 Beds, 2 Bus Stn. 1800
HYDERABAD-500030

Ref: R-8-74

ఈమహత్తర సినిమాస్వప్నరంగుల తెలుగు చిత్రం మూడురోజులలోను ముప్పైనాలుగు కక్షలనిండి ఎడుగనంతమొత్తం

రు 3,23,639

వసూలు చేసి మాకుగర్వకారణమైనదని తెలుపుటకు సంతసించుచున్నాము

ఈప్రభాతసమయంలో

హరికృష్ణకు

పద్మాలయాబిక్చర్స్, శ్రీమతి తారకరామ ఫిల్మ్స్, లక్షలాది ప్రేక్షకాభిమానులకు

మహాదయపూర్వక కృతజ్ఞతలు

-సంగంసినిమా

అల్లూరి సీతారామరాజు

సినిమాస్కోపు ఈస్టమన్ కలర్

L.A.A. KRISHNA

నమిలే పొగాకు

తయారీదారు మెస్సర్స్ అస్గర్ అలీ మహమ్మద్ అలీ వారు తమ బ్రాండ్ మార్కును 'నమిలే పొగాకు'కు మాత్రమే ప్రత్యేకంగా మారుస్తున్నారు. మా ఖాతాదారు మరియు నమిలే పొగాకును ఉపయోగించేవారికి క్వాలిటి మరియు సువాసనలో ఎట్టి మార్పు ఉండదని మేము హామీ చేస్తున్నాం.

ది మేనేజరు

అస్గర్ అలీ మహమ్మద్ అలీ

లాల్ బాగ్, లక్నో, యు పి

(IZRA)

సంవత్సరాలు 150 సంవత్సరాలు

డాక్టర్ మాలిక్ ఆర్. ఎమ్. పి.

బలము, శక్తి, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగాను, ప్రత్యేకంగాను నయం చేయగల నిపుణులు వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వారసత్వపారంపర్యమని గుర్తుకండి

సంప్రదించుసేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటలు సాయంత్రం 6.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ ఫోను 81401

మొదటి అంతస్తు వెంకటేశ్ బాబీకిస్ ప్రక్కన, నారాయణగూడ, హైదరాబాదు-29

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ లిమిటెడ్

పోస్టు బాక్సు; హైదరాబాదు-500040

దిగువ తెల్పిన బలములను 'యథాతథస్థితి'పై ఒక్కొక్కటిని కొనగోలు చేయుటకు విడి పిల్చు టెండరు ఆహ్వానింపబడుతున్నవి.

1. వివిధ సైజుల మరియు స్పెసిఫికేషన్ల కట్ ఎండ్స్
2. తిరస్కరింపబడిన ఫోర్జింగులు
3. సి. టి. బి. బ్రాండ్ వర్జిన్ స్క్రాపింగులు
4. మంచి కండిషన్‌లోగల రివిజిరేటరు (285 లీటర్ల కెపాసిటీ జి. ఇ సి తయారి)

ప్రతి బలముకు వివరాలను కలిపున్న టెండరు ఫారాలను రు. 10/- లను రొక్కంగా గాని లేదా కంపెనీ పేరిట ఏ షెడ్యూల్డు బ్యాంకు నుండైనా పొందిన డిమాండ్ డ్రాఫ్టునుగాని పంపి 28.8.1974వ తేదీలోగా పొందవచ్చును. ఎట్టి కారణం చూపకుండా పై టెండరులో వేటినైనా పూర్తిగాని లేదా పాక్షికంగా తిరస్కరించుటకు కంపెనీకి హక్కుగలదు.

దేశంలో వివిధ ప్రాంతాలలోగల అనేక మంది వ్యవసాయదారు సు-స్పార్టిన్ నుండి ఎలాంటి లాభాన్ని పొందారో చూడండి!

సు-స్పార్టిన్

ఉపయోగించే ప్రతివ్యవసాయదారునికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది.

నేను సు స్పార్టిన్ మైక్రోన్యూట్రీయంట్ ఆర్. 8 వరి పంటపై ఉపయోగించాను. వరి పంట సంతృప్తికరంగా పండుతున్నది. ఒక ఎకరానికి ఒక్కొక్కటి 76 కిలోల వంతున సుమారు 44 సంచుల పంట పండింది. ఈ సు-స్పార్టిన్ మైక్రో-న్యూట్రీయంట్ ఉపయోగించక మునుపు ఎకరానికి 35 నుండి 37 సంచుల వరకు పంట పండేది. సు-స్పార్టిన్ మైక్రో-న్యూట్రీయంట్ ఉపయోగించిన తర్వాత నేను పంటలో అధిక వెగుదలను పొందాను.

సం/- ఎ. శాస్త్రి
పాలకుర్తి ఆర్ ఎస్ అండ్ పోస్టు
వేరుకోడ. 506126
వరంగల్ జిల్లా
ఆంధ్రప్రదేశ్

మీ ప్రతినిధి వారిపొలాలో ఒక ఎకరము పొటాటోపంటలో సు-స్పార్టిన్ స్ప్రేజేశారు. ఈ స్ప్రే వలితంగా నేను మంచి ఫలితాలను పొందాను. ఇతరపొలాలతో పోల్చి చూస్తే ఈ ఒక ఎకరం పొలం నుండి 8½ సంచులకు పెగా దుంగాళదుంపల పంట పండింది. మరియు మొక్కలు చాలా పెద్దవిగా వున్నాయి.

సం/- కె ఎం. పరదేశి
పుంగానూరు గ్రామము
పోస్టు యార్ పూరి జిల్లా, పంజాబ్

నేను నా వేరుశనగ పంటకు సు-స్పార్టిన్ (మైక్రో న్యూట్రీయంట్) స్ప్రే ఉపయోగించాను. మరియు మంచి పంటను పొందాను. నేను ఈ స్ప్రే ఉపయోగించిన ఒక ఎకరంలో 28 సంచుల పంటను పొందాను. అదే స్ప్రే ఉపయోగించని మరో ఎకరంలో 18 సంచుల పంటను మాత్రమే పొందాను.

సం/-
జె. ఆర్. వెంకటనరసింహులు
నెం. 2, నరసాపురి 6
చిత్తూరు జిల్లా, ఆంధ్ర

సు-స్పార్టిన్

మైక్రోన్యూట్రీంట్ కాంపౌండ్ పెర్టిలైజరు

మీ పంటల క్వాలిటీని, క్వాంటిటీని పెంపొందిస్తుంది!

మీ ప్రాంతానికి కింద తెలిపినవి చదివండి లేదా వ్రాయండి:-

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:-

ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్

5/13, సౌత్ లక్ష్మీపురం సర్కిల్ కర్నూలు (110049)

తయారీదారులు:- స్వాతి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు - మెస్సర్స్ కృష్ణ ఏజన్సీస్,
నెం. 22B-1-18/1, జి ఎన్. టి. రోడ్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా

మెస్సర్స్ జగదీశ్ ఇండస్ట్రీస్:- 8-1-40, తోలిచౌకి, హైదరాబాదు

ఆకాశవాణి

శుక్రవారం 9-8-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6.00 సుప్రభాతం 6.02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పొలం పనులు 6.55 అంతర్జాతీయ సమ్మేళనం 7.15 గాంధీ మార్గం 7.25 చిత్రసీమ 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 సంగీత సుధ 8.20 బి ఎస్. నారాయణస్: వయొలిన్ 9.00 సంస్కృతములో వార్తలు 9.05 వార్తాలేఖ 9.10 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 11.45 ఉపశ్రేణి ప్రాథమిక పాఠశాలలకు విజయవాడ నుండి 12.05 సంగీత సుధ 12.20 హిందీ పాఠం 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 బి. ఎస్. నారాయణస్: వయొలిన్ 1.25 పాడి పంట 1.30 ఉగాది మండలి శ్రీల కార్యక్రమము 1.55 వాతావరణ సూచన 2.10 ఉన్నతపాఠశాలలకు: 9వ తరగతి ఆంగ్లములో పాఠాలు 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా 5.30 కె. కల్యాణ్: వేణువు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6.25 స్థానిక పరిణామాల 6.30 మందార మాల 6.55 మాటామంతి 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి (విజయవాడ నుండి రిలే) 7.40 సేద్యసమాచారం 7.45 చిత్రసీమ 8.00 నడుస్తున్న చరిత్ర 8.10 విరామ సంగీతం 8.15 చిత్రగీతావళి 8.30 లలిత సంగీతం 8.45 నాటిక 9.15 లయవిన్యాసం 9.30 సంగీత కచేరి (మద్రాస్‌నుండి) 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 6.30 సుప్రభాతం, మంగళధ్వని కార్యక్రమ వివరణ 7.40 ఉత్తరాలు తోరాం యువవాణి 7.05 కర్ణాటక సంగీతం 7.20 నవ్వుల పువ్వులు 7.30 చిత్రసీమ 7.50 రేడియో కళాకారుల 8.10 సుగమ సంగీత 8.25 పిల్లలకై 9.00 పి ఆర్. అత్యాలే 9.30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 1.45 వాద్య సంగీత 2.00 పి ఆర్ అత్యాలే 2.20 పిల్లలకై 2.30 మ్యూజిక్ 3.02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా యువవాణి 6.30 కర్ణాటక సంగీతం టి ఎస్. గాయత్రి 6.45 ఉర్దూకార్యక్రమం 6.10 పాశ్చాత్య సంగీతం 6.40 చైతన్య స్రవంతి 7.05 లలిత సంగీతం 7.20 కల్పవల్లి 8.05 మరాఠీ కార్యక్రమము 8.35 పార్లమెంటులో నేడు 9.00 పి.ఆర్. అత్యాలే 9.30 సరంగ్ ఉర్దూలో కార్యక్రమం 10.30 ప్రసార సమాప్తి.

కంటోన్మెంట్ భూములపంపిణీకిచర్యలు

మోహన్‌ధారియా ప్రకటన పట్ల జి ఎం. అంజయ్య హర్షం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, ఆగస్టు 7

కంటోన్మెంట్లలో ప్రజాస్వామ్య పద్ధతులలో స్వపరిపాలనా సంస్థలను నెలకొల్పాలనీ, కంటోన్మెంట్లలో మిగులు భూములను పేదలకు పంచాలని కేంద్ర సహాయశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్‌ధారియా చేసిన సూచనపట్ల సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు శ్రీ జి ఎం అంజయ్య హర్షం వ్యక్తంచేసూ ఈ సూచన అచరణ రూపం ధరించేట్టు చూడాలని ధారియాకు విజ్ఞప్తిచేసారు.

ఈసూచన అమలులోకి వచ్చేవరకు నివేశన స్థలాల కోసం సాగుతున్న పోరాటాన్ని నిరర్థకమైనా కొనసాగించాలని సికిందరాబాద్ కంటోన్మెంట్‌లోని పేద ప్రజలకు శ్రీ అంజయ్య విజ్ఞప్తిచేసారు.

Printed by K. R. Pattabhiram B.A.Hons. for Proprietors of the Andhra Bhoomi Press 16 Nagalaxmi Street Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Naodagopal L.M.E.S. Editor: Gora Sastry